19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 26 డిసెంబరు 2025 పేజీలు 8









## భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ ప్రార్థనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఒంగోలు నగరంతో పాటు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, పొదిలి, కందుకూరు, చీరాల తదితర ప్రాంతాల్లోని చర్చిలలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒంగోలు నగరంలోని జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన క్రిస్మస్ కాండిల్ సర్వీస్ కార్యక్రమంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, బాపట్ల ఎంపి కృష్ణప్రసాద్ తెన్నేటి, పాస్టర్ అగస్టీన్, ఆశీర్ పాల్, పాస్టర్ కెనడి, కుప్ప రంగసాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయమని, ప్రజలు ఒకరినొకరు గౌరవించుకుంటూ సోదరభావంతో మెలగాలన్నారు. ప్రేమభావాన్ని, సేవాతత్పరత, క్షమగుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం అత్యంత సంతోషకరమైన రోజన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వ్యక్తిగతంగా జరుపుకునే క్రిస్మస్‌ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించటం విశేషమన్నారు. క్రిస్మస్ సందర్భంగా జిల్లాలోని క్రైస్తవ ప్రార్థన మందిరాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్ధరాత్రి నుంచే చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా పలుసేవా కార్యక్రమాలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



మంత్రులు, ఎమ్మెల్యేలపైనే కాదు, ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాల్సిన ప్రభుత్వ అధికారుల పైనా ప్రభుత్వం దృష్టి సారించింది. మండల అధికారుల నుంచి జిల్లా ఉన్నత స్థాయి అధికారుల వరకు నిఘా పెట్టింది. ఇందుకు ఐవీఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగిస్తోంది. ఇప్పటి వరకు మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపైన మాత్రమే ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా వారి పనితీరును తెలుసుకుంటున్న ప్రభుత్వం.. తాజాగా అధికారుల పని తీరుపై కూడా ప్రజాభిప్రాయ సేకరణకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ పనితీరుపై కూడా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లు సమాచారం. కలెక్టరే కాదు, పోలీసులు, మిగతా జిల్లాలోని ఆయా శాఖల ఉన్నతాధికారులపై కూడా నిఘా పెట్టిన ప్రభుత్వం.. ప్రజా భిప్రాయాన్ని తెలుసుకుంటున్నట్లు సమాచారం.

# అధికారులపై నిఘా!

- ఐవిఆర్ఎస్ ద్వారా పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ
- ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ఫీడ్‌బ్యాక్
- ప్రజలకు ఐవిఆర్ఎస్ ద్వారా ఫోన్‌కాల్స్
- ఇప్పటికే కలెక్టర్ పనితీరుపై అభిప్రాయ సేకరణ
- జిల్లాలోని ఉన్నతాధికారులు, పోలీసులపై సర్వే?

సూర్యప్రతినిధి, ఒంగోలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు దాటిపోయింది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. అయితే, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరాలంటే ప్రభుత్వ అధికారులు ముఖ్య పాత్ర పోషించాలి. కానీ, ప్రభుత్వ అధికారులు ఆ విధంగా పని చేస్తున్నారా..! ప్రభుత్వ పథకాల అమలులో అధికారుల వ్యవహార శైలీ ఏ విధంగా ఉంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు ప్రభుత్వ పథకాలను ఏ విధంగా ప్రజల్లోకి తీసుకవెళుతున్నారనే అంశం పై ప్రభుత్వం దృష్టి సారించింది. అందుకు ఐవీఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయో గించాలని భావిస్తోంది. ఈ ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా ఇప్పటి వరకు కేవలం మంత్రులు, ఎమ్మెల్యేల పని తీరు పైనే సర్వే చేయించిన ప్రభుత్వం ఇక నుంచి ప్రభుత్వ అధికారుల పని తీరు పై కూడా ప్రజాభి ప్రాయ సేకరణ చేపడు తోంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ రాజాబాబుపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఆయనపైనే కాదు, జిల్లాలో ఉన్న పోలీసు

మిగతా 8లో



## వసతిగృహాల నిర్వహణలో సమగ్ర మార్పులు

### మంత్రి డాక్టర్ స్వామి, ఎంపి మాగుంట

తాళ్ళూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కస్తూరిబాయి బాలికా వసతి గృహాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దాదాపు 8 సంవత్సరాల క్రితం తమ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాలికా విద్యా ప్రసాదంలో బాగంగా ఈ బిల్డింగ్ మంజూరు చేయటం జరిగిందన్నారు. ఈ బాలికా వసతిగృహం ప్రాధాన్యతను గుర్తించి విద్యా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళి ఆయన సహకారంతో మిగిలిన నిర్మాణం పూర్తి చేశారన్నారు. ఈ హాస్టల్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. వసతి గృహాల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన మార్పులు తీసుకొస్తున్నట్లు స్పష్టం చేశారు. అన్నా క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ, దీపం-2, తల్లికి వందనం,

మిగతా 8లో

## పర్యాటకానికి పునాది.. భవిష్యత్తుకు నాంది



బాపట్ల - పాండు రంగాపురం రహదారికి రూ.15 కోట్ల నిధులు

బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ వెల్లడి

బాపట్ల, మేజర్‌న్యూస్: అభివృద్ధిలో బాపట్ల నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపాలన్న ఆయన ఆలోచన విధానం ఒక నిర్మాణాత్మకమైన ప్రగతికి నాంది పలుకుతోంది. సంపూర్ణమైన భవిష్యత్తుకు పునాది వేస్తోంది. ఇప్పటికే వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. మరికొన్ని ప్రతిపాదనలు, ప్రణాళికలు, సిద్ధమవుతున్నాయి. తాజాగా 15 కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో బాపట్ల నుంచి పాండురంగాపురం రహదారి ఆవిష్కృతం కాబోతోంది. ఇప్పటికే బాపట్ల పర్యాటక రంగం ప్రగతి దిశగా పరుగులు పెడుతున్న నేపథ్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ రంగంలో అమలు జరగబోతున్నాయి. బాపట్ల జిల్లా కేంద్రం నుండి 8 కిలోమీటర్ల పాండురంగాపురం రహదారి నిర్మాణం కోసం శాసనసభ్యులు నరేంద్రవర్మ రాజు శతవిధాలా ప్రయత్నాలు చేసి సఫలీకృతులయ్యారు. దీని అవసరాన్ని, ప్రాధాన్యతను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి నిధులు మంజూరు చేయించడంలో విశేషంగా కృషి చేశారు. ఈ రహదారిని విస్తరించటంతో పాటు, ఈ ప్రాంతాన్ని పర్యాటక

మిగతా 6లో

## ఎకో పార్కు సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: హాజీపురం రెవెన్యూ పరిధిలోని కొండ దగ్గర శరవేగంగా జరుగుతున్న సోషల్ పార్క్ పనులను తెదేపా జిల్లా లోకసభ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కు కొండ దగ్గర అహ్లాదకరమైన వాతావరణంలో న్యూ ఇయర్ సెలబ్రేషన్ జరుపుకునేలా వాహనాల పార్కింగ్ కోసం, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక గ్రౌండ్ స్టేజి



ఏర్పాట్లకు గ్రౌండ్ ఉండే విధంగా అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఫ్యామిలీతో కలిసి వచ్చి పండగ వాతావరణంలా జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

మిగతా 8లో



## క్రిస్మస్ వేడుకల్లో ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల, డిసెంబర్ 25, 2025: యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చీరాల పట్టణంలోని సెయింట్ మార్క్స్ సెంటెనరీ లూథరన్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో లోక్‌సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల ఎంపీ శ్రీ తెన్నేటి కృష్ణప్రసాద్ గారు సతీమణి శిరీష కుమారి గారితో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, యేసుక్రీస్తు సందేశమైన ప్రేమ, శాంతి, సేవా భావాలను అనుసరించాలని తెలిపారు.



## 2026 ఫిబ్రవరిలో వాలీబాల్ పోటీలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో 2026 ఫిబ్రవరి 14,15 తేదీలలో వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు 1972..73 విద్యా సంవత్సరంలోని బ్యాచ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులికొండ రాధాకృష్ణమూర్తి,మరియు కొసన సుబ్బారావు(ఎన్ డి ఎస్)మెమోరియల్ వాలీబాల్ పోటీలు స్థానిక తమల మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణం నందు జరుగుతాయని వారు తెలిపారు. టి యం రావు ఉన్నత పాఠశాల నందు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు అందరు పాల్గొని పోటీలను జయప్రదం చేయవలసినదిగా వారు కోరారు.




## చీరలు పంపిణీ చేసిన ఆకుపాటి

పామూరు, మేజర్ న్యూస్ : క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని నెల్లూరు రోడ్ 565 హైవే సమీపంలో గల ది పెంతెకోస్తు మిషన్ చర్చిలో గురువారం క్రిస్టియన్ సోదరీమణులకు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ చీరలు పంపిణీ చేశారు. క్రిస్మస్ అంటే కేవలం పండుగ మాత్రమే కాకుండా పంచుకోవడం, సేవ చేయడం అనే భావనను సమాజంలో బలంగా నాటాలని ఆకుపాటి వెంకటేష్ పేర్కొన్నారు. ప్రతి పండుగలోనూ మానవత్వమే అసలైన సందేశమని అవసరంలో ఉన్నవారికి చేయూత ఇవ్వడమే క్రిస్మస్ ఆత్మ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ ద్వారక, ఇండ్ల నరసింహరావు, సుంకె వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి వెంకటి తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో విన్నకోట

బాపట్ల, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం అధ్యక్షులు దాసరి ఏసుబాబు ఆహ్వానం మేరకు మరుప్రోలు పాలెం గ్రామంలో గల చర్చి యందు బాపట్ల జనసేన నాయకులు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ కర్లపాలెం మండల అధ్యక్షుడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ కారుమూరి అంజనేష్ పసుపులేటి మహేష్ , కొక్కిరాల రాజేంద్ర , పూల శ్రీనివాసరావు , సాయన రాంబాబు , ఈమని మణిదీప్ ప్రార్థనలో పాల్గొనడం జరిగినది అనంతరం పలహారాల పంపిణీ చేశారు.

# సేవాభావమే క్రిస్టమస్ పండుగ

పర్చూరు, మేజర్‌న్యూస్: క్రైస్తవుల ప్రధాన పండుగ అయిన క్రిస్టమస్‌ను పురస్కరించుకుని మండలంలోని గ్రామాలలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలునిర్వహించారు , యేసు క్రీస్తు జన్మదినాన్ని స్మరించుకుంటూ విశ్వాసులు పెద్ద సంఖ్యలో ప్రార్థనల్లో పాల్గొని ప్రపంచ శాంతి, మానవ ఐక్యత కోసం దేవునిని ప్రార్థించారు. ఉదయం నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగాద దైవ సేవకులు , బైబిల్ వాక్యాలను వివరిస్తూ యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, త్యాగం, క్షమ వంటి విలువలు నేటి సమాజానికి ఎంత అవసరమో వివరించారు. వ్యక్తిగత జీవితంతో పాటు సామాజిక జీవితంలోనూ నైతిక విలువలను పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రార్థనల అనంతరం క్రిస్టమస్ సందేశాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. యేసు జన్మ ఘట్టాన్ని ఆధారంగా చేసుకుని నాటికలు ప్రదర్శించగా, కీర్తనలు, గీతాలు భక్తి వాతావరణాన్ని మరింత ఘనంగా మార్చాయి. చిన్నారులు నిర్వహించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సేవాభావమే క్రిస్టమస్ పండుగ యొక్క అసలైన సందేశమని పేర్కొన్నారు ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు ఒకరికి ఒకరు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోదరభావాన్ని పంచుకున్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, మత ఐక్యత నిలవాలని ప్రార్థించారు. క్రిస్టమస్ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు విశ్వాసుల్లో చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా మానవీయ విలువలను పునరుద్ఘాటించాయని అభిప్రాయపడ్డారు.







## క్రీస్తు పుట్టుకతో విశ్వమానవాళి జీవితాల్లో వెలుగులు



నగరం, మేజర్‌న్యూస్: విశ్వ మానవాళి జీవితాల్లో వెలుగులునింపేందుకు యేసుక్రీస్తు పుట్టుకతో సాధ్యమయ్యిందని, అలాంటి మహోన్నతమైన క్రీస్తును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మండల పరిధిలోని ఆయా చర్చిల లో పలువురు పాస్టర్లు ఉద్భోదించారు. గురువారం క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక మండలంలోని ఆయా చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు చూపిన మోక్ష మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సందేశాలిచ్చారు. ఆయా చర్చిల పాస్టర్లు 24వ తేదీ రాత్రి ప్రతి కుటుంబాన్ని సందర్శించి మెండుగా దేవుని దీవెనలతో ఆశీర్వదించబడాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ సోదర సోదరీమణులు తెల్లవారు ఝాము నుంచే నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అన్ని చర్చిలు విద్యుత్ కాంతులతో ధగధగ లాడాయి. తెల్లవారు ఝామున పురవీధుల్లో కొవ్వొత్తులు ప్రదర్శనగావించి, ప్రభువుని స్తుతించారు. నగరం, ఈదుపల్లి, మీసాలవారిపాలెం, పూడివాడ, పెదమట్లపూడి, చినమట్లపూడి, శిరిపూడి, పెదపల్లి, బెల్లంవారిపాలెం, బోరమాదిగపల్లి, ఏలేటిపాలెం, ధూళిపూడి, మంత్రిపాలెం, సజ్జావారిపాలెం, ఉల్లిపాలెం, అల్లపర్రు, వెనిగళ్ళవారిపాలెం, పెద్దవరం తదితర గ్రామాల్లోని చర్చిల పాస్టర్లు క్రిస్మస్ సందేశాన్ని అందించి, ప్రజలకు శుభాకాంక్షలను అందజేశారు.

## క్రీస్తును హృదయంలోకి ఆహ్వానించటమే నిజమైన క్రిస్మస్



రేపల్లె, మేజర్‌న్యూస్: నిత్య రక్షణకు కారకుడైన క్రీస్తును హృదయంలోకి ఆహ్వానించాలని రెవరెండ్ పి దైవాశీర్వాదం సూచించారు గురువారం రేపల్లె మండలం సోడాయపాలెం ప్యారిస్ పిరాట్లంక లూథరన్ చర్చిలో యేసు క్రీస్తు పుట్టిన రోజైన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా దైవజనులు దైవాశీర్వాదం మాట్లాడుతూ క్రీస్తు జననం సర్వ మానవాళి జీవితాల్లో వెలుగులు నింపిందని అన్నారు. నిత్య రక్షణకు కారకుడైన క్రీస్తును హృదయంలోకి ఆహ్వానించటమే నిజమైన క్రిస్మస్ అని అన్నారు. దైవ భక్తి విషయంలో ఆశక్తి చూపాలన్నారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు సూపిన మార్గం లో నడుస్తూ ఎదుటి వ్యక్తులకు ఆదర్శంగా నిలవాలని తద్వారా సమాజంలో ప్రేమ శాంతి సమాధానం కలిగి ఉండాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిరాట్లంక జై భీమ్ యూత్ సభ్యులు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హేతువాద ఉద్యమంలో హరిబాబు పాత్ర అద్వితీయం






ఇంకొల్లు, మేజర్‌న్యూస్ : హేతువాద మానవవాద ఉద్యమంలో 50 సంవత్సరాల పాటు కృషి చేసిన ఇంకొల్లుకు చెందిన కరి హరిబాబు సేవలు అద్వితీయమని భారత హేతువాద సంఘ ట్రెజరర్ షేక్ బాబు కొనియాడారు. ఇంకొల్లులోని రావిపూడి వెంకటాద్రి మీటింగ్ హాల్‌లో జరిగిన కరి హరిబాబు సంస్మరణ సభలో షేక్ బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరి హరిబాబు రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ స్థాపనలో, అభివృద్ధిలో భవన నిర్మాణంలో, హేతువాద మానవవాద అధ్యయన తరగతుల నిర్వహణలో, సెంటర్ వార్షికోత్సవాలలో, హేతువాది పత్రిక పంపిణీలో చురుకైన పాత్ర పోషించారన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభా పోటీల నిర్వహణలో గత మూడు దశాబ్దాలుగా క్రియాశీల పాత్ర పోషించారన్నారు. రాడికల్ హ్యూమనిస్ట్‌గా జీవించి బంధు మిత్రులలో వైజ్ఞానిక వికాసాన్ని కలిగించారన్నారు. హేతు వాద మానవవాద అంశాల మీద వ్యాసరచన చేశారన్నారు. సభకు భారత హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో తెలంగాణ హేతువాద సంఘ ఉపాధ్యక్షులు షేక్ నబీసాహెబ్, ఏ.పి హేతువాద సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కరణం రవీంద్రబాబు, షేక్ దరియావలి, ఏ.పి హేతువాద సంఘ పూర్వ అధ్యక్షులు చుంచు శేషయ్య, ఏ.పి దళిత మహాసభ అధ్యక్షులు నూకతోటి బాబూరావు, విశ్రాంత ప్రిన్సిపాల్ సి.హెచ్ కోటేశ్వరరావు, చెరుకూరి భారతి, వి.ఉదయకుమారి, రావి నాగేశ్వరి, కరి సౌజన్య, కరి చైతన్య, నారాయణ స్వామి, వినోద్ కుమార్, బంధువులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండలంలోని హెబ్రోన్ చర్చ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సంఘ కాపరి రెవరెండ్ పాస్టర్ జాన్ డగ్లస్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ముందుగా చిన్నారులు నృత్యాలతో అలరించారు. ముఖ్య వాక్యోపదేశకులుగా పాస్టర్ ప్రభాకర్ క్రిస్మస్ సందేశాన్ని వివరించారు. మనుషులను రక్షించేందుకు క్రీస్తు భూలోకమునకు మనుష్య రూపంలో పుట్టేను అన్నారు. క్రీస్తు అనుసరించిన ప్రేమ జాలి,దయ,కరుణ కలిగి ప్రతి ఒక్కరు జీవించాలి అన్నారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా వైపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు బాటలో నడుస్తున్న నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. 2029 లో మరలా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారాలోకి వస్తుందని అప్పుడు ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు సుందర రాజు,సామ్యూల్,వైసీపీ నాయకులు పోలిరెడ్డి,యువ నాయకులు కృష్ణ రెడ్డి,రంగబాబు, కోటి, మహిళ నాయకురాలు సరళ కుమారి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అటల్‌జీ జన్మదినోత్సవం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మాజీ ప్రధాన మంత్రి భారత రత్న బిరుదాంకితులు అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ ఆఫీస్ నందు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అటల్ జి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,మునగ నూరి రామకృష్ణ, కె ప్రవీణ్ కుమార్, పోతులూరు,శివపురం రవి కుమార్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ జాతీయ రహదారులు,గ్రామీణ ఉపాధి కల్పన అంతే కాకుండా ఆయన ఈ దేశానికి చేసిన సేవలు అనితర సాధ్యం అని ఆయన ఆశయాల సాధన కోసం బీజేపీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని కోరడం జరిగింది.

# యేసుక్రీస్తు ప్రపంచ మానవాళికి ఆదర్శం

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలం వ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. విశ్వాసులు భయభక్తులతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అందులో భాగంగానే పుల్లలచెరువు మండల కేంద్రంలోని ప్రధాన చర్చ అయిన ఇమ్మ నియేలు తెలుగు బాప్టిస్ట్‌లో సంఘ కాపరి,పాస్టర్ రెవరెండ్ రావూరి ఆనందరావు ఆధ్వర్యంలో తెల్లవారు జామున గ్రామంలోని పురవీధులు తిరుగుతూ కొబ్బత్తులతో యేసుక్రీస్తు పుట్టుకను గురించి చాటి చెప్పారు.అనంతరం మందిరంలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.క్రిస్మస్




ప్రత్యేక సందేశం ఆనందరావు అందించారు. యేసు క్రీస్తు పుట్టుకు సంబంధించిన ప్రసంగాన్ని అందించారు. మానవాళి పాపాన్ని పరిహరించడానికి మానవుని అవతారంలో జన్మించాడు.భూమిమీద యేసు క్రీస్తు బ్రతికిన ముప్పైముడున్నర సంవత్స రాలు అందరికీ ప్రేమను పంచాడని వివరించి చెప్పారు. క్రిస్మస్ సందర్భంగా సండే స్కూల్ పిల్లలకు వ్రాత పరీక్షలు, కంఠస్త వాక్యం,పాటల పోటీలు నిర్వహించారు. పోటిలో విజయం సాధించిన వారికి పుల్లల చెరువుమండల వైస్‌ఎంపీపీ లింగంగుంట్ల రాములు ప్రత్యేక బహుమతులు అందించారు. అలాగే పాస్టర్ రావూరి ఆనందరావు అనాథలకు, ఒంటరి మహిళలకు,వృద్ధులకు బట్టలు పంపిణీ చేస్తారు. ఈ వేడుకలో విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టంగుటూరులో క్రిస్మస్ పర్వదిన వేడుకలు

టంగుటూరు మేజర్‌న్యూస్: మండలంలో గురువారం జరిగిన క్రిస్మస్ పర్వదిన వేడుకలను క్రైస్తవ సోదరులు మండలంలోని ఆయా గ్రామాలలో గల ప్రార్థనా మందిరాలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొని క్రీస్తు తమ హృదయములో నిజరక్ష కూనిగా చేర్చుకుని ఆధ్యాత్మికంగా ఆనందించారు. క్రైస్తవులకు అత్యంత ప్రాముఖ్యమైన పర్వదినాలలో ఒకటైన క్రిస్మస్ పర్వదినాన్ని మండలంలోని క్రైస్తవ విశ్వాసులు గురువారం ఉదయాన్నే నూతన వస్త్రములు ధరించుకొని ఆయా ప్రార్థన మందిరాలలో జరిగిన క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ కాపరులు సంఘస్తులు ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రభువైన యేసుక్రీస్తు వారు పరలోక సింహాసనాన్ని వదిలివేసి కన్యక మరియమ్మ గర్భంలో పరిశుద్ధాత్మ ద్వారా మానవ శరీరాకారంలో భూలోకంలో జన్మించారని తెలిపారు. ఏసుక్రీస్తు వారు మానవుల పాపముల కొరకై సిలువలో ప్రాణం పెట్టి చనిపోయి సమాధి చేయబడి తిరిగి మూడో దినం లేచిన పునరుద్దానుడైన దేవుడని తెలిపారు. ఈ సందర్భంగా విశ్వాసులు ఆలపించిన క్రీస్తు జననం పాటలు సంఘస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మండలంలోని పసు కుదురు గ్రామంలో సంఘస్తులకు బ్రదర్ కేసి, కోటేశ్వరరావు క్రిస్మస్ సందేశానందించి సంఘస్తులకు నూతన వస్త్రములు పంపిణీ చేశారు. మండలంలోని 18 గ్రామాలలో గల ప్రార్థనా మందిరాలలో క్రిస్మస్ పర్వదిన వేడుకలు క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు.

## పెద్దదోర్నాలలో క్రిస్మస్ ఆరాధన

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో అయినముక్కల గ్రామంలో క్రైస్ట్ చర్చ్ నందు క్రిస్మస్ ఆరాధన దేవునికి మహిమకరంగా జరిగింది.క్రైస్ట్ చర్చ్ సంఘ కాపరి పాస్టర్ బి.యన్ .అగస్టిన్ క్రిస్మస్ సందేశము అందిస్తూ యేసుక్రీస్తు ప్రభువు ఈ లోకానికి వచ్చుటలో ముఖ్య ఉద్దేశం ప్రజలందరికీ అభయం, ఆనందం , ఆత్మ రక్షణ ఇచ్చుట కొరకు అని ప్రబోధించి క్రిస్మస్ కేక్ కట్ చేయడం జరిగింది. ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ దోర్నాల ప్రెసిడెంట్ బుట్టి. దిలీప్ కుమార్ అతిథిగా పాల్గొని యేసుక్రీస్తు లాంటి ప్రేమ, దయను కలిగి జీవిస్తూ, మన పొరుగువారిని వారి ఇబ్బందుల్లో పరమర్శించాలని , మనకు చేతనైనంత సహాయం ఇతరుల యెడల చేయాలని అదే నిజమైన క్రిస్మస్ అని శుభాకాంక్షలు తెలియజేసి 50 మందికి క్రిస్మస్ కానుక ఇవ్వడం జరిగింది. ఈ క్రిస్మస్ ఆరాధన లో ఆర్ & బి డిపార్ట్మెంట్ కాటి మధు, ఏపియస్ఆర్టిసి మర్రి



చెన్నయ్య, బొమ్మలాపురం విజయ, నర్రా వెంకటరత్నం, ఇల్లా అంకయ్య, గోన లివింగ్ స్టన్, గూడూరి. దినకరన్ మరియు అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొని క్రీస్తును ఆరాధించడం జరిగింది.

# ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

పొదిలి, మేజర్‌న్యూస్: భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించ బడ్డాయి. గురువారం స్థానిక బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో వాజ్‌పేయి పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. స్వర్ణ చతుర్భుజి వంటి ప్రతిష్టాత్మక పథకం ద్వారా దేశంలోని నాలుగు మూలలను జాతీయ రహదారులతో అనుసంధానించిన ఘనత ఆయనదేనని అన్నారు. ప్రధానమంత్రిగా ఆయన ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక సంస్కరణలు నేటి భారతదేశ ప్రగతికి పునాదులని పేర్కొన్నారు. దేశ రక్షణ, విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో వాజ్‌పేయి చూపిన చొరవ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని వారు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, జిల్లా నాయకులు కల్లం



సుబ్బారెడ్డి, నూతక్కి నాగేశ్వరరావు, ఆకుపాటి లక్ష్మణ్ , షేక్ భాష, షేక్ రఫీ, ఖాదర్ భాష, సిహెచ్ శ్రీనివాసులు, కొనకనమెట్ల మండల బిజెపి అధ్యక్షులు సురేష్ బాబు, మాజీ మండల అధ్యక్షుడు కిలారి శ్రీనివాసులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

చీమకుర్తి,మేజర్‌న్యూస్: 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహద్ గ్రామంలో వేలాదిఅభిమానుల సమక్షంలో మనుస్మృతిని తగులబెట్టిన రోజును పురస్కరించుకొని దేశవ్యాప్తంగా దళిత పీడిత కులాల ప్రజలు ఈరోజున మనుస్మృతోని దహనం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం కుల నిర్మూలనాపోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ సాక్షిగా మనుస్మృతిప్రతులను దహనం చేశారు. ఈ మనుస్మృతిస్థానంలో వచ్చిన భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లక్ష్యాలను ప్రజాస్వామ్యం సమానత్వం సౌభ్రతత్వాన్ని కాపాడుకుందాం అని చీమకుర్తి అంబేద్కర్ విగ్రహం వద్ద కేఎన్పీఎస్ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో కే మండల అధ్యక్షుడు ఆరెతోటి రాంబాబు, ప్రధాన కార్యదర్శి పులగు,కొండలు, ఐదవ వార్డు కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల మల్లి కార్జున్ దళిత సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతలపాలెం బాబు, దళిత బహుజన నాయకులు ఇస్తర్ల శంకర్ బహుజన్ ,మండల నాయకులు వివిధ గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## వాజపేయి శతజయంతి వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మాజీ ప్రధాని భారతరత్న అటల్ బి హారీ వాజపేయి శత జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో బిజెపి నాయకులు వాజపేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో మం డల కన్వీనర్ జి రాము,సీనియర్ నాయకులు పొందూరి కృష్ణారెడ్డి,ఆడేళ్ల ఎలమందయ్య, సురేష్,సుధాకర్ లక్ష్మణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## పంట నమోదు చేసుకోవాలి

ముండ్లమూరు మేజర్‌న్యూస్: మండలంలోని నూజిలపల్లి, శంకరాపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుమల రావు మాట్లాడుతూ రైతులందరూ ఈ రబి సీజన్లో వేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా ఎరువులు వ్యవసాయ సొసైటీలు, రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని ఎరువులకు ఎటువంటి కొరతలే దని తెలియజేశారు. అనంతరం శంకరాపురంలోని ఎరువుల షాపులను తనిఖీ చేసి ఎరువులు డీలర్లు మీ దగ్గర ఉన్న ఎరువులు వివరాలు స్టాక్ రిజిస్టర్ లో ఎంటర్ చేసి రైతులకు ఎప్పటికప్పుడు బిల్లులు ఇవ్వాలని అదేవిధంగా ఈ పాస్ యంత్రంలో ఉన్న స్టాకు భౌతికంగా ఉన్న స్టాకు సమానంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్ అప్డేట్లో ఉంచుకోవాలని తెలియజేసారు. అదేవిధంగా ఎరువులు యం. ఆర్. పి కన్నా ఎక్కువ ధరలకు అమ్మినట్లయితే అట్లు డీలర్ల పై ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం తగు చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## ఘనంగా వీరభద్రస్వామి 8వ వార్షికోత్సవం



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవ స్థానంలో శ్రీ వీరభద్ర స్వామి ఎనిమిదవ వార్షికోత్సవం వెలమ శ్రేయోభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వెలమ సామాజిక వర్గం కులదైవం వీరభద్ర స్వామికి విశేష ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. భక్తులు నైవేద్యాలు సమర్పించి పూజా కార్యక్రమం జరిపారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్న వితరణ చేశారు. మహిళలు వేసిన కోలాటం ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వెలమ శ్రేయోభివృద్ధి సంఘం నాయకులు జూపల్లి వీరారావు, జూపల్లి గుర్రప్పనాయుడు, చేబ్రోలు సుధాకర్, జూపల్లి కోటేశ్వరరావు, చిట్నేని వెంకట రోషారావు, జూపల్లి శ్రీను, జూపల్లి వసంత, జూపల్లి శ్రీనివాసరావు, జూపల్లి చిరంజీవి, జూపల్లి వినోదు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన ఎంపి మాగుంట

ముండ్లమూరు మేజర్‌న్యూస్: ముండ్లమూరు మాజీ సర్పంచ్ బేతపూడి బ్రహ్మేశ్వరావును ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. బ్రహ్మేశ్వర రావు కు ఇటీవల కాళ్లకు ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద తీసుకుంటున్నాడు. ఎంపీ మాగుంట మాజీ సర్పంచ్ రమేశ్వరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకట్రావు మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు టిడిపి నాయకులు బేతపూడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షల ఆధారంగా సాగు ఖర్చు తక్కువ



దర్శి మేజర్‌న్యూస్: భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడటం వలన సాగు ఖర్చు తగ్గటమే కాక భూమి ఆరోగ్యం కూడా బాగుపడుతుందని మండల వ్యవసాయ అధికారి కే.రాధా తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ఈస్ట్ వెంకటాపురం, లంకోజనంపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలలో వడ్లు యం. ఎస్. పి ధర కు మన మండలం లో 4 కేంద్రాల ద్వారా సివిల్ సప్లయ్స్ వారు కొనుగోలు చేస్తున్నారని, రబీ సీజన్ కి సంబంధించి ఈ పంట కార్యక్రమం ప్రారంభమైనదని, యం.టి.యు 1010 రకాల ను ప్రభుత్వం కొనుగోలు చేయదని రైతులకు వివరించారు. సాగు చేసిన పంటల విస్తీర్ణం ను బట్టి మండలానికి ఎరువులు కేటాయించబడునని, రైతులు సాగు చేసిన ప్రతి ఎకరాన్ని సంబందిత వి.ఎ.ఎ వద్ద పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ లు సుధాకర్, హర్షవర్ధన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com


# కూటమికి క్రీస్తు సమాజం పట్ల చిత్తశుద్ధి: ఎమ్మెల్యే ఆనందబాబు





వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: క్రైస్తవ సమాజం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి,నిబద్ధత ఎప్పటికీ అచంచలమని వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబు తెలిపారు.గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్ర మైన వేమూరులోని సాల్వేషన్ ఆర్మీ చర్చ్,లూథరన్ దేవాలయాల్లో జరిగిన క్రిస్మస్ ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ,శాంతి,కరుణ,సేవ,త్యాగం వంటివి కలిగి ఏసుక్రీస్తు సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చర్చిలలో పాస్టర్లు క్రిస్మస్ సందేశాన్ని అందించారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో గల చర్చిలు విద్యుత్ దీపాలతో అలంకరించి ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు.ఆయనతోపాటు టిడిపి నాయకులు విజయబాబు, మన్నే పసి తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే, ఎంపి

బాపట్ల, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బాపట్ల పట్టణంలోని సీబీ జెడ్ చర్చ్ లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ముఖ్య అతిథిగా పాల్గొని పాస్టర్లు, ధైవజనులకు,ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, లోక్ సభ ప్యానల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ – శిరీష ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఎల్లలులేని సంతోషాలను బహూకరించే ఉత్సవం క్రిస్మస్. ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజును ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాను. అందరి పట్ల కృతజ్ఞత, ప్రేమను కలిగి ఉండటం, ప్రజలతో మీ సంతోషాలను పంచుకోవడమే క్రిస్మస్. లోక రక్షకుడు, కరుణామయుడు అయిన క్రీస్తు బోధనలు ప్రతిఒక్కరికి మార్గదర్శకం.అందరూ సుఖ, సంతోషాలతో ఉండాలన్నదే ఏసుక్రీస్తు బోధనల సారాంశం. ప్రేమ, శాంతి ద్వారా ఏదైనా సాధించవచ్చని ఆచరించి చూపారు. ఏసుక్రీస్తు బోధనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రార్థనలో అందరూ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఎంవిరాజుపాలెంలో జై శ్రీరామ్ రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు ప్రారంభమైనాయి.ఈనెల 31 వరకు చెడుగుడు పోటీలు జరుగుతాయని నిర్వాహకులు పిట్టు తిరుమల రెడ్డి తెలిపారు. ప్రారంభ మ్యాచ్ లో ఎర్రావారిపాలెం, ఎంవిరాజుపాలెం జట్ల మధ్య పోటీ జరిగింది. ప్రధమ,ద్వితీయ,తృతీయ స్థాయిలో విజేతలైన జట్లకు వరుసగా 55555,35555,22222 రూపాయిలు ప్రైజ్ మణిగా శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు చేతుల మీదగా అందిస్తున్నట్లు తిరుమల రెడ్డి వివరించారు.



## శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ధనుర్మాసం సందర్భంగా ఈనెల 16 నుండి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, అల్లూరు నందు ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలకు తిరుప్పావై పఠనం, ప్రవచనం, గోష్టి, ఉదయం 7 గంటల నుండి గోదా అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించబడుతున్నాయి ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈనెల 30వ తారీఖున ఉదయం 5 గంటల నుండి ఉత్తర ద్వారం నుండి స్వామివారి దర్శనం దక్షిణావృత శంఖు ద్వారా తీర్థ వితరణ జరుగుతాయి. ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి సందర్భంగా సుమారు 7000 మంది భక్తులు స్వామివారి దర్శనానికి విచ్చేయుచున్నారు. జనవరి 14వ తారీకు గోదా అమ్మవారి కళ్యాణం 16 తారీకున జరిగే తెప్పోత్సవంతో ఈత ఈ ధనుర్మాస ఉత్సవాలు ముగుస్తాయి అని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ప్రకటనలో తెలిపారు.

## కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పుచ్చనూతల గోపినాథ్‌చౌదరి



తర్లుపాడు, మేజర్,న్యూస్: మండలంలోని, సీతానాగులవరం గ్రామానికి చెందిన ప్రముఖ టీడీపీ నాయకులు, తర్లుపాడు మండలం క్లస్టర్ ఇంచార్జ్ పుచ్చనూతల గోపినాథ్ చౌదరికి, కీలక పదవి లభించింది. రాష్ట్రప్రభుత్వం ఆయనకు కమ్మ కార్పొరేషన్, డైరెక్టర్‌గానియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దశాబ్దాలుగా పార్టీ అభివృద్ధి కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన ప్రభుత్వంఈబాధ్యతలనుఅప్పగించింది. ఈ నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్.జనవరి 3, 2026 న పదవీబాధ్యతలుస్వీకరించనున్నారు.తర్లుపాడు మండలం క్లస్టర్ ఇంచార్జ్‌గా పార్టీ బలోపేతానికి విశేష కృషి."నాపై నమ్మకంతో ఈ బాధ్యతనుఅప్పగించినముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కిగారికి, అలాగే నాకువెన్నంటిఉండి ప్రోత్సహించి నమార్కాపురంఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కి, నా హృదయపూర్వక,కృతజ్ఞతలు.పుచ్చనూతల గోపినాథ్ చౌదరితన నియామకాకి సహకరించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్గారికి, మరియు మార్కాపురంనియోజకవర్గఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డిలకు గోపినాథ్ చౌదరిప్రత్యేక, కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్, ద్వారాసమాజంలోని అణగారిన వర్గాలకు,అర్హులకుప్రభుత్వఫలాలనుచేరవేయడంలో తనవంతుకృషిచేస్తానని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు.ఆయన నియామకం పట్ల మండలంలోని టీడీపీశ్రేణులుసంబరాలుజరుపుకుంటూ,గోపినాథ్,చౌదరికి,శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## నేడు విభిన్న ప్రతిభావంతులకు, గిరిజన ప్రజలకు ప్రత్యేక పిజిఆర్ఎస్

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్**

సూర్యప్రతినిధి, బాపట్ల



బాపట్ల జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు మరియు గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నేడు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల కు మరియు గిరిజనుల సమస్యలను పరిష్కరించుటకు ప్రతినెలా చివరి శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ప్రజా సమస్యల పరిస్కార వేది ద్వారా అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక పి జి ఆర్ ఎస్ లో విభిన్న ప్రతిభావంతు లు గిరిజనులు తమ సమస్యల అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేసి సమస్య లు పరిష్కరించుకోవచ్చునని, ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## చీకటి వెంకటసుబ్బయ్యకు సన్మానం



హనుమంతునిపాడు, మేజర్,న్యూస్: మండల పరిధిలోని నందనవనం పంచాయతీ పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు చీకటి వెంకట సుబ్బయ్య గారికి ఒంగోలు పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన హనుమంతుని పాడు మండల పరిధిలోని నందనవనం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పనిచేసే ఉగ్ర నరసింహారెడ్డి గారిని గెలిపించేందుకు కృషి చేసిన మీకు ప్రభుత్వం గుర్తించి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపిక చేయడం అభినందనీయమని తెలియజేశారు కనిగిరి నియోజకవర్గ ప్రతినిధిగా మీ నిబద్ధత మరియు నాయకత్వ పటిమతో పార్టీని మరింత బలోపేతం చేస్తారని మేము బలంగా విశ్వసిస్తున్నాము. మీ సేవలు నిరంతరం ప్రజలకు అందాలని, మీరు రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మరెన్నో పదవులను అలంకరించాలని తెలియజేశారు.



## రోమ్ చర్చిలో అన్నం ప్రార్థనలు

బాపట్ల, మేజర్,న్యూస్: ఇటలీ దేశం వాటికన్ సిటీ రోమ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న మాజీ శాసన మండల సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్.

## పర్యటన రంగానికి పునాదులు వేస్తున్న ఎమ్మెల్యే వేగేశన



కర్లపాలెం, మేజర్,న్యూస్: బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ప్రధమంగా కావలసిన రహదారులను పర్యాటక ప్రాంతాల వైపు నిర్మిస్తూ నియోజకవర్గ పురోగతికి శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు పునాదులు వేస్తున్నారని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజి తెలిపారు. ఈ సందర్భంగా బాజి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పాండురంగపురాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం, కర్లపాలెం పెదపులుగు వారిపాలెం రహదారి నిర్మాణానికి 4.75 కోట్ల నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేసిన ఘనత ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకే దక్కింద న్నారు. ఏ నియోజకవర్గంలో అయితే రహదారులు బాగుంటాయో, ఆ నియోజకవర్గ అభివృద్ధిలో దూసుకు పోతుందనడానికి నిదర్శనమని ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు రహదారుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నియో జకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బాజి తెలిపారు.



## శ్రీ శ్రీ కనక నాగారప్పమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబం

వేటపాలెం, మేజర్‌న్యూస్ : బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ వేటపాలెం మండలం రావూరిపేటలో వెలసి ఉన్న శ్రీ శ్రీ కనక నాగారప్పమ్మ దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.అలాగే ఎమ్మెల్యే కుమారుడు వేగేశన రాకేష్ వర్మ కూడా అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ వలేటి ఆంజనేయులు, వైస్ చైర్మన్ చప్పిడి వెంకట్రావు, ఈఓ పోతిని శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు గుత్తి వీరప్రసాద్, గోవిందుల సుబ్బారావు, యర్రా శివనాగ మల్లేశ్వరి పాల్గొన్నారు.



## కారంచేడు మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల వ్యాప్తంగా అన్ని చర్చిల్లో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ప్రత్యేక ప్రార్థన ల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. కరుణ , ప్రేమ, దాతఅత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహౌన్నత సందేశాలు మానవాళిని సత్యపదం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని హితబోధ చేశారు. అనంతరం యువతి యువకులు పెద్దలు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నామని తెలిపారు.





# లోక రక్షకుడు ఏసుక్రీస్తు

## పసుపుగల్లులో జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మి

ముండ్లమూరు మేజర్‌న్యూస్: మానవాళికి ప్రేమ సేవా కరుణ త్యాగం క్షమాద్వారా అత్యుత్తమ మార్గాన్ని ఉపదేశించిన ఏసుక్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండలం లోని పసుపుగల్లు గ్రామంలో జరిగిన క్రిస్టమస్ వేడుకలలో డాక్టర్ లక్ష్మీ పాల్గొన్నారు ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీస్తు చూపించిన మార్గంలో పైనుంచి సమాజ హితం కోసం పనిచేయాలని, మనల్ని మనం ప్రేమించినట్లే ఎదుటివారి పట్ల అదే ప్రేమ చూపాలని ఆమె కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 8418 మంది పాస్టర్లకు 12 నెలలకు ఐదువేల చొప్పున 51కోట్లు గౌరవ వేతనం అందిం చినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. కుల మతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలను కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఆమె తెలిపారు. క్రిస్టమస్ కేకును గొట్టిపాటిగా లక్ష్మీ కట్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీను ఏఎంసీ వైస్ చైర్మన్ మస్తాన్ దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న పసుపుగల్లు ముండ్లమూరు ఉల్లగల్లు కెల్లంపల్లి మాజీ సర్పంచులు ఇందూరు పిచ్చిరెడ్డి మేదరమెట్ల వెంకట్రావు జిల్లెల్ల మోడీ చౌదరి నిడమానూరు శ్రీను మాజీ జడ్పిటిసిలు వరగాని పౌలు కే నాగరాజు టిడిపి నాయకులు గుద్దేటి నారాయణరెడ్డి కొండవీటి సుబ్బారావు తాతపూడి తెల్లయ్య ఉల్లగల్లు సొసైటీ అధ్యక్షులు ఇందూరు శ్రీనివాసరెడ్డి టీడీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## పండుగలు సేవాభావాన్ని పెంపొందించాలి

### చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: పండుగలు కేవలం ఆనందానికి మాత్రమే కాకుండా సేవా భావాన్ని పెంపొందించేలా ఉండాలని పేదల ముఖాల్లో చిరునవ్వు తీసుకురావడమే అసలైన పండుగ అని కనిగిరి ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మోపాడు రిజర్వాయర్ చైర్మన్ సుంచు కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తన చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మన్నం రమణయ్య, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు ఏలూరి మాధవరావు, గోళ్ళ భాస్కరరావు, గద్దె గంగయ్య, గోళ్ళ వీరాంజనేయులు, గోళ్ళ ఏలూరి మహేశ్వరరావు, గోళ్ల కేశవరావు, గోళ్ల వీరబాబు, ఏలూరి కృష్ణ ప్రసాద్, సనమూరి వెంకటేశ్వర్లు, గోళ్ళ మాచర్ల, నల్లబోతుల శీను, ఏలూరి నరసింహారావు, ఒంగోలు ప్రతాప్, ఒంగోలు పురుషోత్తం, ఒంగోలు రాజారావు, బెజవాడ రఘుబాబు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా నాగిశెట్టి



సిఎస్‌పురం, మేజర్ న్యూస్: ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా మండల టిడిపి సీనియర్ నాయకులు,వి.బైలు మాజీసర్పంచ్ నాగిశెట్టి చెన్నమ్మ మాలకొండయ్యను నియమించారు. ఈసందర్భం గా యన్.సి.మాలకొండయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో గుర్తించి ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించినందుకు టిడిపి అధినేత,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అదేవిధంగా టిడిపి అభివృద్ధికి మరింత కృషిచేసి తనపై ఉంచిన భాద్యతలనుక్రమశిక్షణ కలిగిన నాయకునిగా టిడిపిని మరింత అభివృద్ధిపథంలో నడిపించడానికి కృషి చేస్తానని తన నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపు తున్నట్లు పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి యన్.సి.మాల కొండయ్య అన్నారు. ఈసందర్భంగా పలువురు నాయకులు అభిమానులు యన్.సి.మాలకొండయ్యను కలిసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## జాయ్ లాండ్రీ షాపు ప్రారంభోత్సవంలో మంత్రి డాక్టర్ స్వామి, ఎంపి మాగుంట



టంగుటూరు మేజర్‌న్యూస్: టంగుటూరులోని కొండేపి రోడ్డులో నూతనం గా ఏర్పాటు చేసిన జాయ్ లాండ్రి డ్రై వాష్ షాపును రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, టంగుటూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలసదన్‌లో కలెక్టర్ సతీమణి క్రిస్మస్ వేడుకలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని గురు వారం ఒంగోలు రామ్ నగర్‌లోని బాలసదన్‌ను జిల్లా కలెక్టర్ సతీమణి పి.సుజాత సందర్శించి పిల్లలతో కలిసి క్రిస్మస్ వేడుకలను జరుపుకు న్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ ను కట్ చేసి పిల్లలకు స్వీట్స్‌ను అందచేసారు. బాలసదన్‌లో ఉంటున్న పిల్లలు బాగా చదువుకుని జీవితంలో పైకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శ్రీమతి సువర్ణ, జిల్లా బాల సంరక్షణ అధికారి శ్రీ దినేష్ కుమార్, బాలసదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తంతో రాసిన చరిత్రకు వందేళ్ల జేజేలు

### సిపిఐ శత జయంతి ఉత్సవ వైభవం




పామూరు, మేజర్‌న్యూస్: శ్రమజీవుల హక్కుల కోసం సమానత్వ సమాజ నిర్మాణం కోసం రక్తంతో రాసిన పోరాటచరిత్రకు నూరేళ్లు పూర్తయిన సందర్భం గా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత జయంతి ఉత్సవాలు పట్టణంలో ఘనంగా ఆవిష్కృతమవుతున్నాయి. ఈ శత జయంతి ఉత్సవాలను పురస్కరిం చుకొని పట్టణంలోని నెల్లూరు రోడ్డులో ఉన్న గుజ్జుల మందారెడ్డి భవనం ఎరుపు రంగు అలంకరణలు, ఎర్ర విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా ముస్తాబై ప్రజల దృష్టిని ఆకర్షిస్తుంది. సాయంత్రం వేళ ఆభవనం అంతా ఎర్ర కాంతుల్లో మెరిసిపోతూ కార్మిక,రైతు ఉద్యమాలకు దిశానిర్దేశం చేసిన సిపిఐ పోరాట గాథను ప్రతిబింబిస్తోంది. దేశ స్వాతంత్ర్య సమరంలోనూ అనంతర కాలంలో ప్రజాస్వామ్య పరిరక్షణలోనూ సిపిఐ నిర్వహించిన త్యాగాలు ఉద్యమాలు ఈ ఎర్ర వెలుగుల్లో ప్రతిధ్వనిస్తున్నట్లుగా కనిపిస్తున్నాయి. శత వసంతాల ప్రయాణంలో కోట్లాది కార్మికులు రైతులు పేదల పక్షాన నిలిచిన పార్టీగా సిపిఐ తన సిద్ధాంతాలకు ఎప్పుడూ వెనకడుగు వేయలేదని సీనియర్ నాయకులు గుర్తుచేస్తున్నారు. పట్టణ హృదయంలో ఎర్ర వెలుగులతో నిలిచిన ఈ భవనం సిపిఐ శత వసంతాల పోరాట చరిత్రకు ప్రతీకగా ప్రజా ఉద్యమాల జ్ఞాపకాలను మళ్లీ సజీవం చేస్తూ శత జయంతి ఉత్సవాలకు ఘనత చేకూరుస్తుంది.

# టిడిపి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి



సిఎస్ పురం,మేజర్ న్యూస్,,మండలంలోని చింతపూడుకు చెందిన మండల టిడిపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటిమడుగు శ్రీనివాసవర్మ స్వంతఖర్చుతో ముద్రించిన తెలుగుదేశం క్యాలెండర్ను గురువారం ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆవిష్కరణ చేశారు. స్థానిక మండల టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు టిడిపి కార్యక్రమాలను తెలియజేస్తూ టిడిపి తరపున క్యాలెండర్ ముద్రించడంపై శ్రీనివాసవర్మను అభినందిస్తూ టిడిపి అభివృద్ధికి ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి నూతన సంవత్సర వేడుకలకు ఎటువంటి హంగు ఆర్భాటం చేయకుండా సాధారణంగా పాల్గొనాలని అదేవిధంగా టిడిపి కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని టిడిపిలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇచ్చి తగిన న్యాయం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, క్యాలెండర్ దాత జి.శ్రీనివాసవర్మ, బొబ్బారిరమేష్, డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు,సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి, తోడేటిగోపి, సర్పంచ్ శ్రీరాంపద్మావతి, పి.నరసయ్య, కె.వెంకటకొండయ్య, పి.గురుకృష్ణ, శ్రీనివాస రాజు, పలువురు నాయకులు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

ఒంగోలులో జిల్లా కలెక్టర్ పి.రాజబాబును వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్.



# విరామ జీవితం.. ప్రజాసేవకు అంకితం

**విరామ జీవితం.. ప్రజాసేవకు అంకితం మాకు స్ఫూర్తిగా నిలిచిన పెదనాన్నకు శుభాకాంక్షలు**







హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: చీకటి వినయ్ కుమార్ ప్రకాశం జిల్లా పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులుగా చీకటి వెంకటసుబ్బయ్య నియమితులు కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న ఆసక్తికి ఈ పదవి ఒక మంచి మార్గమని వ్యాఖ్యానిస్తున్నారు. చీకటి వెంకటసుబ్బయ్య స్వస్థలం కనిగిరి నియోజకవర్గం హనుమంతునిపాడు మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామం. ఆయన ఉపాధ్యాయునిగా పని చేసి ఉద్యోగవిరమణ పొందారు. స్థానిక శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్న ప్రజాసేవ పట్ల ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరారు. సమాజం పట్ల వెంకటసుబ్బయ్యకు ఉన్న అవగాహన, సేవ చేయాలనే ఆసక్తిని పార్టీ అధిష్టానం దృష్టికి ఉగ్ర నరసింహారెడ్డి తీసుకెళ్లడంతో ఈ పదవి దక్కింది. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్, ప్రోత్సహించిన ఉగ్ర నరసింహారెడ్డిలకు వెంకటసుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఉద్యోగ జీవితంలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచినట్లుగానే ప్రజాసేవలోనూ తనదైన ముద్ర వేయాలని పెదనాన్న వెంకట సుబ్బయ్యకు చీకటి వినయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి, పార్టీ ఉంచిన విశ్వాసాన్ని నిలుపుకొనేలా విరామ జీవితంలోనూ సరికొత్త అధ్యాయం లిఖించేలా దేవుణ్ణి కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. చీకటి. వెంకట సుబ్బయ్య (ప్రకాశం జిల్లా పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులు) కనిగిరి నియోజకవర్గం హనుమంతునిపాడు మండలం పాపిరెడ్డి పల్లి గ్రామం పెదనాన్నకి శుభాకాంక్షలతో చీకటి. వినయ్ కుమార్.

# పర్యాటకానికి పునాది.. భవిష్యత్తుకు నాంది

**మొదటి పేజీ తరువాయి** రంగంలో మరింత అభివృద్ధి చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్న నేపథ్యంలో దీనికోసం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పటిష్టమైన ప్రణాళికను అమలు చేయబోతున్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ మీద వంతెన నిర్మాణ పనులు త్వరలోనే రూపుదిద్దుకోబోతున్నాయి. సుమారు 11 కోట్ల వ్యయంతో ఈ వంతెన ఏర్పాటు కాబోతోంది. ఇప్పటికే సూర్యలంక తీరం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం 97 కోట్ల రూపాయలను వెచ్చించడమే కాకుండా, పర్యాటక మణిహారంగా తీర్చిదిద్దే క్రమంలో అనేక కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగానే పాండురంగాపురం రహదారికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు చేసిన సిఫార్సును ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేయటంతో ఈ ప్రాంతంలో హర్షం వ్యక్తం అవుతుంది. నూతన సంవత్సరం నుంచి ఈ సరికొత్త ప్రణాళికను అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. బాపట్ల పర్యాటకరంగా అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకమైన చొరవ తీసుకుంటున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా బాపట్ల పర్యాటకంగా అభివృద్ధి కోసం ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్న ఘనత ఒక కూటమి ప్రభుత్వానికే దక్కిందని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, జనార్దన్‌రెడ్డిలకు ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధమైన సహకారంతో బాపట్ల పర్యాటక రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.

# ప్రకాశం జిల్లాలో అక్రమ బెల్ట్‌షాపులపై పోలీసులు దాడులు

**ఐదుగురు అదుపులోకి, మద్యం సీసాలు స్వాధీనం**



ఒంగోలు, మేజర్‌న్యూస్:ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పలు పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులపై టాస్క్ ఫోర్స్ ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పడి పలు పోలీస్ స్టేషన్ల పరిధిలోని బెల్ట్ షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించాయి. టాస్క్ ఫోర్స్ సీఐ యు. సుధాకర్ గారి ఆధ్వర్యంలో ఎస్సైలు సుదర్శన్, శివరామయ్య, ఏఎస్ఐ మహబూబ్ భాషా మరియు సిబ్బంది ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల వ్యాప్తంగా విస్తృత దాడులు నిర్వహించారు. మద్దిరాలపాడు గ్రామ హైవే వద్ద బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి 6 బీర్ బాటిళ్లు, 5 క్వార్టర్ (180 %మీ%) మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని తాలూకా పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అలాగే చదలవాడ గ్రామంలో (చీరాల రోడ్డు) మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి 10 బీర్ బాటిళ్లు, 6 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. గుండ్లపల్లి హైవే రోడ్డుపై నిర్వహించిన దాడుల్లో ఒక వ్యక్తి వద్ద 45 క్వార్టర్ బాటిళ్లు, అలాగే మరొక వ్యక్తి వద్ద 18 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. అల్లూరు గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని, 31 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని తదుపరి దర్యాప్తు నిమిత్తం కొత్తపట్నం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ దాడుల్లో ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 94 క్వార్టర్ బాటిళ,,16 బీర్ బాటిళ్లు,11 బాటిళ్లు (ఒక్కొక్కటి 90 మిల్లీలీటర్లు) మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులను మరియు స్వాధీనం చేసుకున్న మద్యాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం సంబంధిత పోలీస్ స్టేషన్లకు అప్పగించారు. జిల్లాలో ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112 మరియు స్థానిక పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# మండలంలో ఘనంగా క్రిష్టమస్ వేడుకలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: యేసుక్రీస్తు ప్రభువు జన్మదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవసోదరులు అత్యంత భక్తిశ్రద్ధల ప్రార్ధనలతో ఆనందోత్సాహాల మధ్య క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా మండలంలోని పలు గ్రామల్లి చర్చిలను విశేష అలంకరణలు చేసి అనంతరం అర్ధరాత్రి నుండి చర్చిల్లో యేసుప్రభువు ఆశీర్వాదం కోసం ప్రార్ధనలు చేశారు. ఈసందర్భంగా సిఎస్ పురంలోని యంపీడిఓ కార్యాలయం సమీపంలోగల యెహోవాయిరె ప్రేయర్ మినిస్ట్రీస్ చర్చి నందు ఫాస్టర్ శ్యామియేలురాజు అధ్వర్యంలో బ్రదర్ రాజమోహన్, పలువురు క్రైస్తవసోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేయగా క్రిస్మస్ సందర్భంగా మురళీధర్ పలువురికి చీరెలు పంపిణీ చేశారు. క్రిస్మస్ సందర్భంగా మండలంలోని గ్రామాల్లో సందడి నెలకొని దానధర్మాలతో సంతోషంగా ఆనందంగా క్రిస్టమస్ పండుగను క్రైస్తవసోదరులు జరుపుకున్నారు.



## ఏపిపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం

గిద్దలూరు మేజర్‌న్యూస్: ఉదయం పి.ఆర్. ఇంటి ఎదురుగా గల భవనంలో ఎపిటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది ఈ యొక్క ప్రాంతీయ ఏపీటీఎఫ్ కార్యాలయానికి ఏపీటీఎఫ్ ముఖ్యమైన నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర ఏపీటీఎఫ్ మాజీ ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న ఇంతవరకు ఏ డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వము పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లాలోని కొన్ని ఉన్నత పాఠశాలలో విద్యాశక్తి తప్పకుండా అమలు చేయాలని అధికారులు ఒత్తిడి చేయకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీటీఎఫ్ అకడమిక్ మానటరింగ్ సభ్యులు డి .వెంకటేశ్వర్లు, జిల్లా ఏపీటీఎఫ్ అదనపు కార్యదర్శి ఎస్ హెచ్ కబీర్, జిల్లా ఉపాధ్యక్షుడు టి పాండు రంగస్వామి ,జిల్లా కార్యదర్శి జి పాండు మండల అధ్యక్షులు డి.వి.పిచ్చయ్య, ఏపీటీఎఫ్ నాయకులు ఎస్ కె నూర్ అహమ్మదు. సీనియర్ ఏపీటీఎఫ్ నాయకులు పి.వి.రమణయ్య, ఎస్ శేషకుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. సిపిఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్ అమలు చేయాలని ,పిఆర్సి వెంటనే అమలు చేయాలని, డి ఏ బకాయిలు వెంటనే చెల్లించాలని ఏ.పీ .జి ఎల్ ఐ మరియు పిఎఫ్ మరియు పెన్షన్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు.

## కోడిపందేల నిర్వాహకులు అరెస్ట్

**ఆరు కోళ్లు రెండు మోటర్ సైకిల్ 8 వేలు స్వాధీనం**



బేస్తవారిపేట మేజర్‌న్యూస్:మండలంలోని ఎంపీ చెరువు గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్నాఅన్న సమాచారంతో బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కోడిపందాలు నిర్వహిస్తున్నటు వంటి 8 మంది వ్యక్తులతో పాటు ఆరు పందెం కోళ్లను తమ ఆధీనంలోని తీసుకొన్నారు. అలాగే వారి వద్ద నుండి నాలుగు మోటార్ సైకిల్, 8100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బేస్తవారిపేట మండలంలోని గ్రామాలలో కోడిపందాలు కానీ పేకాటకాని ఆడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. ఎక్కడైనా గ్రామీణ ప్రాంతాలలో అలాంటి పందాలు నిర్వహిస్తున్నట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. తమకు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉస్తామన్నారు. అరెస్ట్ చేసిన ఎనిమిది మందిని గిద్దలూరు కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ రవీంద్ర రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్బిఐ కానిస్టేబుల్ రంగారావు, బెస్తవారిపేట పోలీసులు పాల్గొన్నారు.

## భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో కార్యాలయంలో వాజ్ పేయ్ జయంతి వేడుకలు ఘనంగా ఘన నివాళులర్పించారు. ఆర్టీసీ డిపో జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు శాలువతో సత్కరించారు. ఆర్టీసీ కార్మికులకు మరియు ప్రయాణికులకు పండ్లు పంపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు బిజెపి నాయకులు పిడతల రమేష్ రెడ్డి, రాచర్ల కాసులు, దూదేకుల బాదుల్లా, కొప్పుల నరసింహులు మరియు గిద్దలూరు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు



# వైభవంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి. స్థానిక ది సెంటినరి తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆరాధన కార్యక్రమానికి క్రైస్తవ సోదరసోదరీమణులు, సంఘస్థులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పాస్టర్ రెవ. డా. గొంగటి సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ ఆరాధనలో, బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవ. తేళ్ల జాన్ విక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని దైవ వర్తమానాన్ని అందించారు. లోకరక్షకుడైన యేసుక్రీస్తు జననం, ఆయన చూపిన శాంతి, ప్రేమ మార్గాల గురించి భక్తులకు వివరించారు. ప్రార్థనలకు హాజరైన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్చి కమిటీ సభ్యులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. చైర్మన్ పెరిక జ్ఞానసుందరరావు, సెక్రటరీ గౌడిపేరు కిషోర్ కుమార్, ట్రెజరర్ మంగళ నవీన్ మార్క్ కళ్యాణ్ మరియు స్టాండింగ్ కమిటీ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రార్థనల అనంతరం క్రైస్తవులందరూ ఒకరినొకరు కరచాలనం చేసుకొని ఆలింగనం చేసుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చర్చి ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో సందడిగా మారింది.








## రూ.10 లక్షల వాటర్ ప్లాంట్ పనులు ప్రారంభం

పామూరు, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద మండలంలోని ఇనిమెర్ల గ్రామానికి రూ.10 లక్షల వ్యయంతో మంజూరైన వాటర్ ప్లాంట్ పనులును గురువారం సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన నీటిని సేవించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కనిగిరి ఎమ్మెల్యే , జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషితో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి నిధుల ద్వారా ఇనిమెర్ల గ్రామానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయడం అభినందనీయమని గ్రామ సర్పంచి సిద్ధమూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ వాటర్ ప్లాంట్ గ్రామానికి మైలురాయిగా నిలవనుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ శివశంకర్ రెడ్డి, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు నందా, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు జై రమేష్, ఎద్దుల రామకృష్ణ, ఎద్దుల నమ్మయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## చర్చిల్లో పండ్లు పంపిణీ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని "బుడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ" ఆధ్వర్యంలో అల్లూరు మరియు అలకాపురం గ్రామాల్లో గల వివిధ చర్చిలలో పళ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ షేక్. ఫజుల్ రహమాన్, సెక్రటరీ శ్రీనివాస్ జి. స్వామి, కోశాధికారి గాదె. శ్రీ హర్ష పాస్టర్, కిరణ్ కుమార్ , మిక్కాయేలు, సామ్యూల్ , ప్రకాశ్ పాల్గొన్నారు. సొసైటీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ అందరిలోను భక్తి భావం పెంపొందించటంతో పాటు పోషకాహారాన్ని అందించడం లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేస్తున్నామని ఇకపై కూడా చేస్తామని చెప్పారు.

## యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులుగా రోజారావు, చలువాది



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మండల యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులుగా తాళ్లూరి రోజా రావు, చలువాది శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. స్థానిక దాచూరి రామిరెడ్డి యూటీఎఫ్ కార్యాలయంలో అధ్యక్షులు ఎస్కే అక్బర్ అధ్యక్షతన జరిగిన యుటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులుగా ఎస్.కె ఖయ్యాం భాష, కోశాధికారిగా పర్వతం వెంకటేశ్వర్లు, సహాధ్యక్షునిగా మన్నం శ్రీనివాసరావు, సహ అధ్యక్షురాలుగా వై ఉమాదేవి ,, మహిళా కార్యదర్శిగా తుమ్మ శ్రీదేవి లను ఎన్నుకొన్నారు. మండల కార్యదర్శులుగా పొత్తూరి సురేష్, ఎం నాగార్జున,సిహెచ్ జయ ప్రద, బొడ్డు బ్రహ్మయ్య, చల్లా పద్మావతి, పి శ్రీనివాసరావు, పి రామారావు, సోమ శ్రీనివాసరావు, ఎలగాల సంజీవరావు, శ్రీనివాసరావు చల్లా సురేష్, కే సుజిత, పి కోటమ్మ, పి భాస్కర్, ఆర్వి చిరంజీవి, పోతురాజు శ్రీనివాసరావు, పి నాగ లక్ష్మి లను ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా మరో 12 మందిని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు వ్యవహరించారు. జిల్లా పరిశీలకులుగా జిల్లా కోశాధికారి నర్ర చిన్న స్వామి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారము లో యుటిఎఫ్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పెన్షన్ దారుల సంఘం నాయకులు ఎన్ హరి ప్రసాదరావు, జెవివి రాష్ట్ర నాయకులు కే సుబ్రహ్మణ్య చారి, పలువురు మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు.



## క్రీస్తు బోధనల స్ఫూర్తితో సుఖశాంతులతో వర్ధిల్లాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : నిజాంపట్నంలోని లైఫ్ వే ప్రార్థన మందిరంలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా టీడీపీ నేత అనగాని శివప్రసాద్, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి బహుమతులు అందజేశారు. పాస్టర్ జోసఫ్ క్రిస్మస్ పర్వదిన ప్రాముఖ్యతను వివరించి ప్రత్యేక సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, టీడీపీ నిజాంపట్నం టౌన్ అధ్యక్షుడు ఖాదర్ బాబు, టీడీపీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్, టీడీపీ నాయకులు నరసింహమూర్తి, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కారంచేడు, మేజర్‌న్యూస్ : కారంచేడు మండలంలోని అన్ని చర్చిల్లో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. కరుణ , ప్రేమ, ధాతృత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు మానవాళిని సత్యపదం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని హితబోధ చేశారు. అనంతరం యువతి యువకులు పెద్దలు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అముదాలపల్లి పంచాయతీ కొమరవోలు గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలు, జడ్పీ నిధులు రూ.6.5 లక్షలతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం టీడీపీ నేత అనగాని శివప్రసాద్, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు రాకపోకలు సులభమవుతా యని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల మెరుగుదలే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, సర్పంచ్ నర్రా కృష్ణ, టీడీపీ గ్రామ అధ్యక్షుడు మరక నాగరాజు, టీడీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి



కంభం మేజర్‌న్యూస్: కంభం మండలంలో భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి 101వ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అటల్ బిహారీ వాజపేయి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని సీనియర్ నాయకుల చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం సమావేశంలో ప్రసంగించిన నాయకులు అటల్ బిహారీ వాజపేయి గారు దేశానికి, పార్టీకి చేసిన విశిష్ట సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కోడి పందెం స్థావరంపై దాడి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెద్దపులుగువారిపాలెం గ్రామ సమీపంలోని అడవిలో కోడిపందేళ్లు నిర్వహిస్తున్న స్థావరాలపై పోలీసులు మెరుపు దాడి చేసి 16 మంది ఆటగాళ్ళను 6 పందెం కోళ్లను 14200/- రూపాయల అమౌంట్ ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ రవీంద్ర తెలిపారు.

## యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



అద్దంకి, మేజర్‌న్యూస్: అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా భీముని వెంకటరత్నం, బేతాళ పూర్ణచంద్రరావు. యూనైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యూటీఎఫ్) అద్దంకి మండల శాఖ కౌన్సిల్ సమావేశం శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలుర పాఠశాలలో అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన కార్యవర్గ వివరాలు**

మండల శాఖ నూతన అధ్యక్షులుగా భీమని వెంకట రత్నం, ప్రధాన కార్యదర్శిగా బేతాల. పూర్ణచంద్రరావు ఎన్నికయ్యారు. వీరితో పాటు గౌరవ అధ్యక్షులు కే ఎన్ జి శ్రీనివాసరావు, కోశాధికారి ఉలిచి. రాజశేఖర్, ఉపాధ్యక్షులు తెలుకుట్ల ప్రసాద్, ఉపాధ్యక్షురాలు సుద్దపల్లి అనూష లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినబాపట్ల జిల్లా కార్యదర్శి పి.రామాంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం యుటి ఎఫ్ ఎల్లప్పుడూ ముందుం టుందన్నారు.

**నూతన కమిటీ తీర్మానం:**

నవ ఎన్నికైన మండల అధ్యక్ష, కార్యద ర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఉపాధ్యాయ లోకానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, యుటి ఎఫ్ సభ్యులు, బాబు రావు, హనుమంత రావు, గంగాధర్, చంద్రశే ఖర్, రామారావు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: పేదలకు తన వంతు సాయంగా ఆదుకోవటంలోనే నిజమైన ఆనందం ఉందని అందుకే తాను పుట్టి పెరిగిన గ్రామానికి చెందిన పేదలకు బియ్యం, నూతన వస్త్రాలు అందజేస్తున్నట్లు సినీ నటుడు గుంటూరు శ్యాంసన్ ఉరఫ్ ధారా సింగ్ అన్నారు. క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక మం డల పరిధిలోని బెల్లంవారిపాలెం ధారా సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో బియ్యం, వస్త్రాలు పంపిణీ చేసి, అనంతరం అన్నదానం గావించారు.



## వసతిగృహాల నిర్వహణలో సమగ్ర మార్పులు

**మొదటి పేజీ తరువాయి** ఉచిత బస్సు లాంటి అనేక సంక్షేమ, అభివృద్ధి పనులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఈ హాస్టల్ విద్యార్థులకి అవసరమైన వసతులు పూర్తి స్థాయిలో కల్పిస్తున్నట్లు చెప్పారు. దర్శి నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తున్న ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీని ఆయన అభినందించారు. దర్శి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు, భద్రమైన వసతి, మంచి భవిష్యత్ విద్యార్థులకి ఇవ్వాలని స్పష్టమైన లక్ష్యంతో పని చేస్తుందని వెల్లడించారు. ముందుగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర్‌రెడ్డి బొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ. ఐ.వెంకటేశ్వర్, పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షులు వి.సుబ్బయ్య, గొంది రమణారెడ్డి, సీనియర్ నాయకులు మానం రమేష్‌బాబు, పిన్నికి రమేష్ బాబు, ఆర్.వెంకట్‌రావు, కైపు రామకోటిరెడ్డి, యువ నాయకులు కళ్యాణ్ చక్రవర్తి, మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎం.సుజాత, వెలుగు సుబ్బారావు, ఎంపీడీవో పి.అజిత, ఎంఈఓ సుబ్బయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎకో పార్కు సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర

**మొదటి పేజీ తరువాయి** హనుమంతుని పాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి ముప్పాళ్ల పాడు సొసైటీ ప్రెసిడెంట్ కుందూరు నారాయణరెడ్డి ఆర్‌టిఆర్ నీటి సంఘం అధ్యక్షులు కోటపాటి రమేష్ రెడ్డి దొడ్డిశింతల సర్పంచ్ సాని కొమ్ము బ్రహ్మారెడ్డి గాయం కృష్ణారెడ్డి సానికొమ్ము రామరాఘవరెడ్డి మాజీ సర్పంచ్ రమణారెడ్డి సుబ్బారెడ్డి ఎస్సై కె.మాధవరావు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా ధనుర్మాస వ్రత వేడుకలు

### తిరుప్పావడ సేవలో మావులేటి శివరామ్ దంపతులు

### విశేష పూజలు నిర్వహించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్‌కుమార్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ధనుర్మాసం సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రంలో గురువారం తిరుప్పావడ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. శాశ్వత కైంకర్య పోషకులుగా జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ మావులేటి శివరామ్ దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా గోదా సమేత రంగనాథస్వామి వారికి 51 కేజీలతో పులిహోర, 616 మినప గారెలు, డ్రైఫ్రూట్స్ పుష్పమాలికలికతో సాక్షాత్తు తిరుమల 'శ్రీవేంకటేశ్వర స్వామి' వారి రూపమును అలంకరణగా తయారు చేసి శ్రీ హరిహరక్షేత్రం, శ్రీవారి మహామండపంలో స్వామి వారి దర్శనం భక్తులను మంత్ర ముగ్దుల్ని చేసింది. స్వామి వారికి శివరామ్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ధనుర్మాసం సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి లక్ష్మి పద్మావతి, శిద్దా సుధీర్‌కుమార్ ఆలయంలో





వేంచేసి ఉన్న మూల విరాట్టులకు విశేష పూజాలు నిర్వహించారు. అనంతరం శ్రీ గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ అర్చకులు వెంకట హరికుమారాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఉభయ దాతలు మావులేటి శివరామ్, నీలిమ పద్మిని దంపతులు భక్తులకు అల్పాహారం, తీర్ద ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ శిద్దా కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





## పోతుల చెంచయ్యకు ఘన నివాళి

టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దివంగత పోతల చెంచయ్య వర్ధంతి సందర్భంగా గురువారం పోతుల చెంచయ్య విగ్రహాలకు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత పోతుల రామారావు గృహంలో చిత్రపటానికి నాయకులు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులకు నిత్యవసరాలు పంపిణీ చేశారు. అనంతరం టంగుటూరు, జమ్ముల పాలెం, కాకుటూరివారిపాలెం గ్రామంలో చెంచయ్య విగ్రహాలకు మంత్రి డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



అనంతరం మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ దివంగత పోతులు చెంచయ్య సర్పంచిగాను, సమితి ప్రెసిడెంట్‌గా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా సేవలందించారని కొనియాడారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాజకీయ భీష్ముడు పోతుల చెంచయ్య కుటుంబానికి తమ కుటుంబానికి ఎంతో అవి నవ భావ సంబంధం ఉందని తెలిపారు. తన అన్న సుబ్బరామిరెడ్డి, వదిన పార్వతమ్మ, తనకు రాజకీయంగా ఎంతో సహకరించారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులు పోతుల రామారావు, కృష్ణారావు, నరసింగరావు, రాజేంద్రప్రసాద్ తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ఉండటం సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగ శ్రీను, ఏఎంసి డైరెక్టర్ తోకల భారతి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులపై నిఘా!

**మొదటి పేజీ తరువాయి** ఉన్నతాధికారులు, మిగతా ఆయా శాఖల ఉన్నతాధికారుల పై కూడా నిఘా పెట్టిన ప్రభుత్వం.. ప్రజాభి ప్రాయాన్ని తెలుసు కుంటున్నట్లు సమాచారం.


ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, పౌర సేవలపై ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్? తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఇందులో భాగంగా మెరుగైన సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ జరపాలనేది సీఎం ముఖ్య ఉద్దేశ్యం. ఏ అంశంపై నైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ ! నాణ్యమైన సేవల కోసం కచ్చితమైన అభిప్రాయం చెప్పాలని ప్రజలకు ఇప్పటికే చంద్రబాబు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఇందుకను గుణంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఐవీఆర్ఎస్ ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసు కుంటున్నారు.

### లబ్ధిదారుల నుంచి అభిప్రాయాల సేకరణ

ఈ క్రమంలో లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్‌కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ఫీడ్‌బ్యాక్‌ను ప్రభుత్వం సేకరిస్తుంది. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వ అధికారుల మార్పులు చేర్పులు చేసుకొని పనిచేయ నుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాలకు సంబంధించి ఈ ఫీడ్ బ్యాక్ ఇప్పటికే తీసుకున్నట్లు సమాచారం. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా? లేదా? దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అధికారులు సకాలంలో మీ వద్దకు వస్తున్నారా.. ? వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాల తో పాటు ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీల అమలు, అధికారుల తీరు పైనా ప్రజాభి ప్రాయాన్ని ఐవీఆర్ఎస్ ద్వారా సర్కార్ తెలుసు కోనుంది. పథకాలు, కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా ఐవీఆర్ఎస్ ద్వారా సమాచారం సేకరించ నున్నారు. ఈ సమాచారంలో ప్రజలు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగుపరుస్తారు.

### ఉద్యోగుల్లో కూడా బాధ్యత పెరిగే విధంగా..

ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యత పెంచి మంచి సేవలు ప్రజలకు అందేలా చేయాలని సర్కార్ భావిస్తోంది. ప్రజలు చెప్పిందే ఫైనల్ అనే విషయం ప్రాతిపదికన పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఫోన్?కాల్స్?కి ప్రజలు ఓపిగ్గా తమ అభిప్రాయాలు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ఫోన్ కాల్స్?కి ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిమిషాల సమయంతో సర్కార్ నుంచి ఉత్తమ సేవలు పొందే అవకాశం ఏర్పడుతుంది. ఇదిలా ఉండగా, ఐవీఆర్ఎస్ విధానం ద్వారా వచ్చే ఖచ్చితమైన అభిప్రాయాలను తెలుసుకోవడం పై గతంలోనూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రయోగం చేసింది. అయితే ముఖ్యమంత్రి మెప్పు కోసం కొందరు అధికారులు ప్రజల వాస్తవ అభిప్రాయాలను తెలియనివ్వకుండా జాగ్రత్త పడ్డారు. అంతా బాగుంది అనే రీతిలో తప్పుడు సమాచారం ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. అలాంటివి పునరావృతం కాకుండా పటిష్ట వ్యవస్థ ద్వారా దీనిని జరిపితే మంచి ఫలితాలు వస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



## రాజకీయాల్లో శుచిత్వం, విలువలకు వాజ్‌పేయి ప్రాధాన్యం: ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా ఆయన సేవలపై స్మరణ కార్యక్రమం శతజయంతి సందర్భంగ అపూర్వ సేవలు, చారిత్రాత్మక సంస్కరణలపై ప్రత్యేక చర్చా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు చేతులమీదుగా జరిగింది. ఈ సందర్భంగా వాజ్‌పేయిచేపట్టిన స్వర్ణచతుర్భుజ రహదారి ప్రాజెక్టు, గ్రామీణ రహదారి అభివృద్ధి, విద్యా రంగ సంస్కరణలు, అణుశక్తి ద్వారా దేశ భద్రత బలోపేతం, సమతుల్య విదేశాంగ విధానం వంటి అంశాలను వక్తలు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమరసింహ, మాజీ జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి, కొమ్మి నరసింహారావు, లా కాలేజీ అధ్యక్షులు రామకృష్ణ, సీనియర్ నాయకులు బొద్దులూరి ఆంజనేయులు, యోగ యాదవ్, శివాజీయాదవ్, నాగేంద్రయాదవ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దండు శ్రీనివాసరావు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కావూరు వాసు, మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల సత్యవతి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు పెరికే లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఘనంగా మోపిదేవి శ్రీను ఆఫీసులో క్రిస్మస్ వేడుకలు



రేపల్లె, మేజర్‌న్యూస్: నీవలే నీ పొరుగు వారిని కూడా ప్రేమించవలెను సమాజంలో ప్రేమ కరుణ దయ ఎల్లప్పుడూ ఉండాలని ప్రముఖ పారిశ్రామికవేత్త మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినాని పురస్కరించుకుని స్థానిక కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ అందరినీ ప్రేమించినప్పుడే మనం ప్రేమించబడతామని క్రీస్తు సందేశం మానవాళికి మార్గదర్శకమని ఆయన అన్నారు.తోటి వారికి సాయం అందించటమే మానవత్వం అన్నారు. సమాజంలో తోటి వారికి సహాయం అందించటమే మానవత్వమని అన్నారు. ఏసు క్రీస్తు శాంతి, కరుణ మార్గాలను ఈ సమాజానికి చూపారని అన్నారు. ఆయన జన్మించిన రోజును ప్రపంచమంతా క్రిస్మస్ పండుగ జరుపుకుంటుందని అన్నారు. క్రిస్మస్ అంటే సంతోషం అని చెప్పారు. ఈ రోజుల్లో మానవ సంబంధాలు క్రమంగా తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మొదట మన ఇంటి సభ్యులు అందరూ కలిసిమెలిసి ప్రేమగా ఉండాలని సూచించారు. ఆ తర్వాత పొరుగు వారితో కూడా కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామెర్ల రాజారావు బేతపూడి కోటేశ్వరరావు సజ్జనరావు ఎం జయరామయ్య. సొంటి శ్రీనివాసరావు బలరాం. రాంబాబు దాసు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్:ప్రేమ,శాంతి,రక్షణ కోసం దేవుడు మానవ రూపం ధరించాడని సాల్వేషన్ ఆర్మీ చర్చి పాస్టర్ సి హెచ్ ఏలియ రాజు అన్నారు. మండల కర్లపాలెం ఇందిరానగర్ సాల్వేషన్ ఆర్మీ చర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఇందిరానగర్ నుంచి ఐలాండ్ సెంటర్ వరకు కాండిల్ చేతభూని ఊరేగింపు నిర్వహించి ప్రదర్శన చేశారు.యాక్షన్ సాంగ్ పాడుతూ టపాసులు కాల్చారు.ఈ సందర్భంగా ఎలియ రాజు క్రిస్మస్ సందేశం వివరించారు.కర్లపాలెం, పేరలి,పెరలిపాడు,గణపవరం, యాజలి, నల్లమోతువారిపాలెం తదితర గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు



## మాజీ సైనికుడి మృతదేహానికి నివాళులర్పించిన తాండ్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల సూర్యలంక రోడ్లో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన మాజీ సైనికుడు లుక్కా శ్రీనివాస మృతదేహానికి మాజీ సైనికుల సంక్షేమం సంఘ అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు, మాజీ సైనికులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు అందరూ పాల్గొన్నారు.




## చర్చిలకు అరటి గెలలు పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజానాయకుడు బాపట్ల జిల్లా సాధకుడు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆదేశాలమేరకు 11వ వార్డు చర్చిలన్నిటికీ అరటి గెలవలను పంపిణీ చేసిన బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు సంచారజాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య బాపట్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గేరా మణిభూషణ్, డి.పాల్, ఆవుల గోపిరెడ్డి, వి.దుర్గాప్రసాద్, ప్యార్లీ చిన్నా, దారా సునీల్, ఇనుగలూరి మాల్యాద్రి, టి.బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మనుస్మృతిని దహనం చేసిన దళితులు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలో డిసెంబర్ 25 గురువారం 98 వ మను స్మృతి దహన దినోత్సవాన్ని దళితులు జరుపుకున్నారు. దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జూలియన్ మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో 1927 డిసెంబర్ 25న మహారాష్ట్రలోని మహాద్‌లో దళితులు అంటరానితనం, కుల వివక్ష, స్త్రీల పట్ల వివక్షకు వ్యతిరేకంగా మనుస్మృతిని బహిరంగంగా దహనం చేసిన చారిత్రక సంఘటన జరిగిందన్నారు. ఇది కుల వ్యవస్థను, దానిలోని అణచివేత సిద్ధాంతాలను తిరస్కరించడానికి, సమాజంలో సమానత్వం, గౌరవం కోసం జరిగిన ఒక శక్తివంతమైన నిరసనగా జూలియన్ పేర్కొన్నారు. ఈ ఘటన కొనసాగింపులో భాగంగానే మనుస్మృతిని దహనం చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా మను స్మృతిని దళిత, బహుజనులు తగలబెడుతూనే ఉన్నా, మను స్మృతిని బతికించాలని మనువాద, అగ్రకుల శక్తులు ప్రయత్నిస్తూనే ఉన్నాయన్నారు. దళితులు ఏమరుపాటుగా ఉంటే మను స్మృతి రాజ్యం మళ్ళీ వస్తుందన్నారు. మను స్మృతి మళ్ళీ రాకుండా దళితులు అలర్టుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ , మల్లెల బుల్లి బాబు, పేర్ని రత్నం, షేక్ జిలానీ, బట్టు పోతురాజు, రమేష్ తదితరులు ఉన్నారు.

## అద్దంకిలో వాజ్‌పేయి శత జయంతి వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో బంగ్లారోడ్డులో గల పార్టీ కార్యాలయము దగ్గర అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి వేడుకలు కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమములో కూటమి ప్రభుత్వం నాయకులు బా.జ.పా, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు పాల్గొని అటల్ బిహారి వాజ్ పేయి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించడం జరిగింది. అభివృద్ధి చెందుతున్న భారతదేశం ఆరోజుల్లో వాజ్ పేయి తీసుకున్న నిర్ణయాలవలనే"అటల్ ఆశయం ఈరోజు మోడితో సుసాధ్యం అని చెప్పడం జరిగింది. వాజ్ పేయి లాంటి వారు భారతదేశంలో మళ్ళీ పుట్టి దేశానికి సేవచేయాలని చెప్పడం జరిగింది. ఇప్పుడు రాజకీయాలలో ఎదగాలి అనుకునే వారు వాజ్ పేయి ని మార్గదర్శకంగా తీసుకొని ఎదగడం ఎంతో అవసరమని చెప్పడం జరిగింది. వాజ్ పేయ్ లాంటి నాయకులు రాజకీయాలలో "అజాత శత్రువు" కూటమి పార్టీల ప్రముఖులు కొనియాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు, అద్దంకి అసెంబ్లి ఇంచార్జ్ జాగర్లమూడి యలమందరావు, అద్దంకి పట్టణ అధ్యక్షులు కాలేషాబాబు విరాట్, వాసుగురుస్వామి, మంచెళ్ళ సుబ్రహ్మణ్యం, కొత్తమాసు నాగరాజు, గుర్నాదం వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు, జువ్వాజి నాగమల్లి, తమ్మన శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ అద్దంకి పట్టణ ప్రముఖ నాయకులు కోనేటి అనీల్, సురేష్, చౌదరి పాల్గొన్నారు.

## లక్ష్మీకాంతమ్మ 108వ జయంతి వేడుకలు




బాపట్ల, మేజర్‌న్యూస్: సాహితీ రుద్రమ లక్ష్మీకాంతమ్మ ఆంధ్ర కవయిత్రుల చరిత్ర గ్రంథస్తం చేసి, తెలుగు సాహిత్య చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించారు డాక్టర్ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ. సంస్కృతాంధ్ర భాషలలో దిట్టైన ఆమె మొత్తం 18 పుస్తకాలు రచించారు. ప్రచండ వక్తృత్వ ప్రావీణ్యానికి ఆమె సాహితీ రుద్రమ బిరుదును అందుకున్నారు. కేరళ ప్రభుత్వం ప్రచురించిన ప్రపంచ సాహిత్య చరిత్రలో ఆమె రచనలకు స్థానం దక్కింది. స్వాతంత్రోద్యమంలోనూ, ఆంధ్రోద్యమంలోనూ చురుకైన పాత్ర పోషించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి కళా ప్రపూర్ణ పురస్కారాన్ని అందుకున్నారు. ఆమె రచనలపై పరిశోధనలు చేసి పలువురు పిహెచ్ డి పట్టాలు పొందారు లక్ష్మీకాంతమ్మ 108వ జయంతి సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో టౌన్ హాల్లోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, మాధవపెద్ది నిర్మల, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ సందర్భంగా బాలింతలకు బ్రెడ్ పంపిణీ

చీరాల, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆశీస్సులతో, చీరాల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేధావుల సంఘం అధ్యక్షుడు తేళ్ల రాంబాబు ఆధ్వర్యంలో చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలోని కాన్పులు విభాగంలో బాలింతలకు బ్రెడ్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తేళ్ల రాంబాబు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## చర్చిలకు స్వీట్లు పంపిణీ చేసిన మంత్రి అనగాని

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రపంచ మానవాళికి దిక్సూచి ఏసుక్రీస్తు ప్రభువు వారి బోధనలు అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు గురువారం పురస్కరించుకొని పట్టణంలోని చర్చలకు స్వీట్ లు అందచేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజంలో ప్రేమ అనురాగం ఆప్యాయత కలిగి ఉండి ఒకరినొకరు గౌరవించుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఇలాంటి ప్రేమ సందేశాలు అందించిన ఏసుక్రీస్తు బాటలో ప్రతి ఒక్కరు నడిచి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగినేని పట్టాభిరామారావు, సుబ్రమణ్యం,నీలా కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దేవాంగ సంక్షేమ సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాలలో దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లను మాజీ ఎమ్‌పీటీసీ, చేనేత వ్యాపార వేత్త సిద్ధి బుచేశ్వర రావు ధర్మపత్ని శ్రీమతి సిద్ధి సునీతకు సంఘం ప్రధాన కార్యదర్శి యారసు అరుణ్ బాబు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీమతి సిద్ధి సునీత మాట్లాడుతూ, దేవాంగ సంక్షేమ సంఘం ద్వారా సమాజానికి ఉపయోగపడే వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలతో 2026 క్యాలెండర్లను అందజేయడం హర్షణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివేకానంద ఫ్రెండ్స్ సెక్రటరీ నాసిక శివాజీ, చీరాల వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పింజల శైలజా తదితరులు పాల్గొన్నారు.



## ప్రార్థన మందిరాలకు అరటిగేలలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని పలు గ్రామాల ప్రార్థన మందిరాలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా అతావుల్లా బేగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభ్యుదయ రైతు మోహిద్దీన్ బేగ్ అరటిగెలలు పంపించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,మాజీ సర్పంచ్ కాసాని వర ప్రసాద్,మాజీ ఉప సర్పంచ్ అజీముఖాన్ ,రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## జిల్లా ఉపాధ్యక్షులు చీకటికి శుభాకాంక్షలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం పంచాయతీ పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు చీకటి వెంకట సుబ్బయ్య గారికి ఒంగోలు పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన హనుమంతుని పాడు మండల బీసీ సెల్ అధ్యక్షులు కూరాకు బాల నారాయణ యాదవ్ ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ప్రతినిధిగా మీ నిబద్ధత మరియు నాయకత్వ పటిమతో పార్టీని మరింత బలోపేతం చేస్తారని మేము బలంగా విశ్వసిస్తున్నాము. మీ సేవలు నిరంతరం ప్రజలకు అందాలని, మీరు రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మరెన్నో పదవులను అలంకరించాలని తెలియజేశారు .



## ఉడత్తు సురేష్ జన్మదిన వేడుకలు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు ఉడత్తు సురేష్ జన్మదిన వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. భవాని సెంటర్ నందుగల పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి ఆఫీస్ వద్ద ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొని పుష్పగుచ్ఛం, శాలువాతో సురేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి తో పాటు నాయకులు లక్కెన బోయిన రవికుమార్, కౌన్సిలర్లు గుంజి కోటేశ్వరరావు, జబ్బార్, నాయకులు హుస్సేన్ భాష, వెంగళశెట్టి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.



## చీరాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్ : క్రిస్మస్ పండుగ సందర్భంగా మా పెద్దాయన కరణం బలరాం కృష్ణ మూర్తి గారూ , మా అన్నయ్య చీరాల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ బాబు గారి ఆశీస్సులతో , తేళ్ల రాంబాబు ఆధ్వర్యంలో తోటవారిపాలెం కాలువ కట్టమీద ఉన్న మహిళమ్మ తల్లులతో , పెద్దలు , పిల్లలు తో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేయడం జరిగింది . అనంతరం తేళ్ల రాంబాబు మాట్లాడుతూ మా పెద్దాయన కరణం బలరాం కృష్ణ మూర్తి గారి , మా అన్నయ్య కరణం వెంకటేష్ బాబు గారి తరపున అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ చేశారు.



## ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయ్ జయంతి

దర్శి, మేజర్‌న్యూస్ :మాజీభారత ప్రధానమంత్రి భారతరత్న శ్రీ అటల్ జి వాజ్పేయి శత జయంతి ని దర్శి సబ్ జైల్ లో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్శి నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు ఏపీ రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాడపాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ ముందుగా ఖైదీలకు క్రిస్టమస్,సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ దేశం ఎప్పుడు శాంతి, అభివృద్ధి తో ఉండాలని నినాదంతో ప్రజాస్వామయమే ఉత్తమ మార్గమని భారతదేశాన్ని బలంగా తీర్చిదిద్దిన అటల్ జీ వాజ్పేయి కి ఖైదీల మధ్యలో శత జయంతి జరుపుకోవడం ఆనందకరమని కొనియాడారు ఈ అవకాశం కల్పించిన జైలర్ కోటేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఖైదీలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు చేశారు.బిజెపి ఎస్సి నాయకులు ఆంజనేయులు దర్శి పట్టణ అధ్యక్షులు వల్లభ వరపు అమరేశ్వర రావు శివ కోటా చారి పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగ సందర్భంగా బాపట్ల జిల్లా చీరాల-వేటపాలెం ప్రాంతం ఈ ఏడాది కేవలం వేడుకలతోనే కాకుండా, ఆలోచనాత్మకమైన ఆధ్యాత్మిక ఉత్సవంగా నిలిచింది. యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమాలు శాంతి, ప్రేమ, కరుణ వంటి విలువలను సమాజానికి గుర్తు చేశాయి.ప్రాంతంలోని అన్ని ప్రముఖ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, పాస్టర్లు ఇచ్చిన సందేశాలు ప్రజలను ఆత్మపరిశీలన వైపు నడిపించాయి. చీరాలలోని 109 ఏళ్ల చరిత్ర కలిగిన సేయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చి, హరీస్ పేటలోని 85 ఏళ్ల చరిత్ర కలిగిన జీవాలయం ప్రార్థన మందిరం, బెర్ కాంపౌండ్‌లోని 90 ఏళ్ల చరిత్ర కలిగిన సేయింట్ లుక్స్ చర్చి, వేటపాలెంలోని సీఎస్ఐ చర్చి తదితర చర్చిల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.విద్యుత్ దీపాలు, నక్షత్రాలు, క్రీస్తు జన్మ నమూనాలతో చర్చిలు వెలిగిపోవడం ఒకవైపు ద ృశ్య వైభవాన్ని చాటగా, మరోవైపు అర్ధరాత్రి నిర్వహించిన క్యాండిల్ సర్వీస్ కార్యక్రమాలు ఆధ్యాత్మిక భావోద్వేగాన్ని




మరింత లోతుగా మలిచాయి. చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని భక్తులు ప్రార్థనల్లో పాల్గొనడం కేవలం వెలుగుల ప్రదర్శనగా కాకుండా, చీకటిని తొలగించే ఆశకు ప్రతీకగా నిలిచింది.పాస్టర్లు ఇచ్చిన సందేశాల్లో ప్రేమ, క్షమ, సహనం నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొంటూ, క్రీస్తు వెలుగు మన మనసుల్లో వెలిగినప్పుడే సమాజం నిజమైన అర్థంలో మార్పును చూస్తుందని తెలిపారు.క్రిస్మస్ సందర్భేగా నిర్వహించిన సేవా కార్యక్రమాలు ఈ వేడుకలకు మరింత అర్థాన్ని చేకూర్చాయి. పేదలకు ఆహారం అందించడం, అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా క్రీస్తు బోధించిన మానవత్వం మాటలకే పరిమితం కాకుండా కార్యరూపంలో కనిపించింది. ఇది క్రిస్మస్ పండుగ యొక్క అసలైన ఆత్మను ప్రతిబింబించింది.ఈ వేడుకలన్నీ కలిసి ఒక విషయాన్ని స్పష్టంగా చాటాయిక్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు అని మనిషిని మనిషిగా చూడాలని, సమాజాన్ని శాంతి వైపు నడిపించాలని గుర్తు చేసే ఒక గొప్ప సందేశమని చీరాల%--%వేటపాలెం ప్రాంతంలో ఈ ఏడాది క్రిస్మస్ అదే భావనతో నిలిచింది.మొత్తంగా చూస్తే, విద్యుత్ దీపాల కాంతికన్నా, క్యాండిల్ వెలుగులకన్నా గొప్పగా ప్రజల మనసుల్లో వెలిగిన మానవత్వమే ఈ క్రిస్మస్‌కు అసలైన అర్థాన్ని ఇచ్చిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## మాజీ ఎమ్మెల్యేకు నివాళులర్పించిన వైసిపి నాయకులు



గిద్దలూరు , మేజర్‌న్యూస్ : గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే పిడతల రామ భూపాల్ రెడ్డి కి పలువురు ప్రముఖ వైసిపి నాయకులు ఉదయగిరి నియోజ కవర్గం వైసీపీ ఇంచార్జ్ మేకపాటి రాజారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి,ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మాన ందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి పార్థ సారథి, కందుకూరు మాజీ ఎమ్మెల్యే శివరాం, ఎర్రగొండపాలెం గిద్దలూరు నియోజ కవర్గాల పరిశీలకులు కేవీ రమణారెడ్డి, చల్లా విజయ భాస్కర్ రెడ్డి,వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విగ్నేశ్వర్ రెడ్డి ఏలేం వెంకటేశ్వర రావు,వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి స్టేట్ సెక్రెటరీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి నివాళులు అర్పించారు. గిద్దలూరు పట్టణంలోని సీతారామ కళ్యాణమండపంలో మాజీ ఎమ్మెల్యే పిడతల రామభూపాల్ రెడ్డి సంస్మరణ కార్యక్రమం ఆయన కుమారుడు వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. తర్వాత ప్రవీణ్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ ఎంపీపీ కడప వంశీ ధర్ రెడ్డి,బొర్రా కృష్ణారెడ్డి,సుర రంగస్వామి రెడ్డి, అర్ధవీడు జడ్పిటిసి చెన్న విజయ,జై సింహా రెడ్డి, అర్ధవీడు మాజీ ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, ఉడుముల సుధాకర్ రెడ్డి, ఎంపీపీలు జడ్పి టిసిలు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్ :భారతదేశ రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయిన మహానేత, భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి పురస్కరించుకుని గురువారం భారతీయ జనతా పార్టీ బాపట్ల మండల అధ్యక్షులు నక్కా పేరి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు స్థానం తిలక్ మాట్లాడుతూఅటల్ జీ ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, లోకతంత్ర పరిరక్షకుడు, దూరదృష్టి గల జాతీయ నాయకుడు, అసాధారణ కవి మరియు విలక్షణ వక్త అని తెలిపారు. దేశ ప్రయోజనాలే పరమ ధ్యేయంగా భావించిన ఆయన పాలనలో భారత్ అణు శక్తిగా ప్రపంచంలో గర్వంగా నిలిచి ందని గుర్తుచేశారు. జిల్లా మాజీ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ వాజపేయి ప్రధాని పదవీ కాల ంలో పోఖ్రాన్ అణు పరీక్షలు, స్వర్ణ చతుర్భుజి వంటి జాతీ య రహదారి ప్రాజెక్టులు,టెలికాం రంగంలో సంస్కరణ లు, గ్రామీణ రహదారి నిర్మాణ కార్యక్ర˘మాలుదేశ అభివృ ద్ధికి పునాదులు వేసిన చారిత్రక నిర్ణయా లుగా వారు పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షులు బాల నారాయణ, జిల్లా ఉపాధ్యకులు మామిడి రమేష్, సీనియర్ నాయకులు కొండారెడ్డి అనిల్ కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామ రాజు, మణి యాదవ్, నాళం నరేష్ పార్టీ ప్రముఖ నాయ కులు, కార్యకర్తలు వాజపేయి విగ్రహానికి నివాళులర్పించారు.


## పల్లెల్లో పండుగ పరిమళం

పర్చూరు, మేజర్‌న్యూస్: పండుగ రాగానే పల్లెల్లో ప్రత్యేకమైన కళ కనిపిస్తుంది. ఉద్యోగాలు, చదువుల కోసం పట్టణాలకు వెళ్లినవారు పండుగ సందర్భంగా తమ స్వస్థలాలకు చేరుకోవడంతో గ్రామాలు మళ్లీ జీవంతో నిండాయి. ఖాళీగా కనిపించిన వీధులు పిల్లల కేరింతలతో, బంధువుల పలవరింపులతో పల్లెలు కళకళలాడాయి.ఎన్నాళ్లుగానో మూగ బోయిన ఇళ్లు పండుగకు తమవారి రాకతో కుటుంబ సభ్యులలో అనందం వేలివిరిసింది ఉదయా న్నే పల్లెలు పండుగకు వాతవరణ దృశ్యాలు ప్రత్యేక గుర్తిం పుగా నిలిచాయి. అమ్మమ్మ నాయనమ్మల చేతి వంటలు, తాతల అను భవాలు కథలు పిల్లలకు పండుగను మరింత మధురంగా చేశాయి.గ్రామలలోని చర్చిలలో ప్రత్యేక అలంకరణతో గ్రామమంలో. పండుగ వాతవరణం సంతరించుకుంది పండుగ రోజున పెద్ద, చిన్న అన్న తేడా లేకుండా కుటుంబ సభ్యులతో కలసి చర్చిలలో ప్రార్ధనలలో పాల్గొనడం గ్రామ ఐక్యతను చాటింది. యువత స్నేహితులతో కలిసి పొలాల మధ్య తిరుగుతూ, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. సాయంత్రం వేళ గ్రామలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నృత్యాలు, పాటలు, పిల్లల ఆటలు పల్లె సంస్కృతిని మరోసారి గుర్తు చేశాయి.

## ముస్లిం సంపదను ఐటి పార్కుకు ఇస్తారా?



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముస్లింల సంపద అంజుమన్-ఏ ఇస్లామియ సంస్థ ఆస్తులను చంద్రబాబు సర్కారు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పే ప్రయత్నం దారుణమని,దానిని వెంటనే విరమించుకోవాలని వైఎస్ఆర్సిపి స్టేట్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ హిమాం హుస్సేన్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రమైన అమృతలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1915వ సంవత్సరంలో అంజుమన్-ఏ ఇస్లామియా సంస్థకు చిన్న కాకానిలో 187/1, 201/2,2, 201/20, 202/బి, 203/ఏ,బి, 204/ఏ,సి అండ్ డి,222/2 ఏ, అండ్ 2బి నంబర్లలోగల 81.23 ఎకరాల భూమిని ముస్లిం సమాజ అభ్యున్నతి కోసం దాతలు ఇచ్చారని,దానికి సంబంధించి పత్రాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. ముస్లింలకు స్కిల్ డెవలప్మెంట్ కోసం,లైబ్రరీ,ముస్లిం పిల్లలకు స్కాలర్ షిప్‌ల కోసం,ముస్లింలకు విధ్యా సంస్థల కోరకు ఈ భూమిని అప్పగించారన్నారు.వర్ˆ బోర్డు కు ఐటీ శాఖ మంత్రి ఓఎస్ఓ,పర్సనల్ పిఏ వక్ బోర్డుకు ఈ 81.23 ఎకరాల భూమిలో 71.57 ఎకరాల భూమిని ఐటీ పార్క్ కోసం ఇవ్వాల్సిందిగా కోరారని,దీంతో రాష్ట్ర వక్ఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)వక్ఫ్ బోర్డు చైర్మన్,తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎందుకంత హడావుడిగా వక్ఫ్బోర్డు కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలన్నారు. దీనికి కలెక్టర్ స్వయంగా పచ్చ మీడియాకు టెండర్లు పిలుస్తూ ప్రకటనలు ఇవ్వడం బాధాకరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ భూముల జోలికి రాకుండా ముస్లిం సమాజ అభ్యున్నతికి పాటుపడాలన్నారు.దీని వెనుక ఉన్న వక్ఫ్బోర్డు సీఈఓపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని హుస్సేన్ డిమాండ్ చేశారు.వక్ బోర్డు చైర్మన్ ను పదవి నుంచి తొలగించాలని,కమిటీకి సూత్రధారిగా వ్యవహరిస్తున్న తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పై చర్యలు తీసుకుని వక్ఫ్ ఆస్తులను కాపాడా ల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.లేకుంటే వైఎ స్సార్ సీపీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.



## క్రీస్తు బోధనలు అనుసరణీయం

పంగులూరు, మేజర్ న్యూస్: ప్రపంచ మానవాళిని ప్రేమతో చూడాలని క్రీస్తు చెప్పిన బోధనలు అనుసరణీయమని అద్దంకి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు గరిమిడి జగన్మోహన్రావు అన్నారు. ముప్పవరం లో ఎస్సీ కాలనీ లో చర్చి లో కిస్మస్ వేడుకలలో గరిమిడి జగన్ మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రిస్మస్ కేకును కట్‌చేసి పాస్టర్‌కు, ప్రజలకు పంచి పెట్టారు. అనంతరం క్యాలెండర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బాబురావు, చిన్నారులు ఎస్సీ యువతలో అందరూ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి. ముండ్లమూరు మేజర్ న్యూస్ రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వినుకొండ చెక్‌పోస్ట్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముండ్లమూరు మండలం మారెళ్ళ గ్రామానికి చెందిన గుంజి శ్రీహరి మృతి చెందారు. మృతి చెందిన శ్రీహరి మారెళ్ళ జడ్పీ హైస్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషాద వార్త తెలుసుకున్న మారెళ్ళ జడ్పీహెచ్ఎస్ హెడ్‌మాస్టర్ కె శ్రీనివాసరావు తో పాటు పాఠశాల చైర్మన్ ఎల్లయ్య మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటన పై గ్రామంలో శోక వాతావరణం నెలకొంది.

## రాంభూపాలరెడ్డి సంస్మరణ సభలో కదిరి పార్థసారధి



సిఎస్ పురం,మేజర్ న్యూస్:గురువారం జరిగిన గిద్దలూరు మాజీఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి సంస్మరణసభలో కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ& కరస్పాండెంట్ కదిరిపార్ధసారధి పాల్గొన్నారు.ఈసందర్భంగా రాంభూపాలరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ రాంభూపాలరెడ్డితో తనకున్న సన్నిహిత్యాన్ని ఆయన మంచితనాన్ని వివరించి ఎమ్మెల్యేగా రాంభూపాలరెడ్డి చేసిన అభివృద్ధిని వివరించారు. ఈకార్యక్రమంలో పలువురు మాజీఎమ్మెల్యేలు, అభిమానులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్:బల్లికురవ వాస్తవ్యులు చేతన్ సాయి కవిత దంపతుల కుమార్తె హిత పుట్టినరోజు సందర్భంగా అమ్మమ్మ పావులూరి వీర కుమారి స్థానిక అమ్మ ఆశ్రమంలో అన్నదానం జరిపించి దుప్పట్లు పంపిణీ చేశారు. మనుమరాలు పుట్టినరోజు సందర్భంగా అన్నదానంతో పాటు దుప్పట్లు కూడా పంపిణీ చేసిన వీర కుమారి కి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.





# మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి ఉత్సవాలు

దర్శి మేజర్‌న్యూస్: మాజీభారత ప్రధానమంత్రి భారతరత్న అటల్ జి వాజ్పేయి శత జయంతి ని దర్శి సబ్ జైల్ లో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్శి నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు ఏపీ రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాడపాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ ముందుగా ఖైదీలకు క్రిస్టమస్, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ దేశం ఎప్పుడు శాంతి, అభివృద్ధితో ఉండాలని నినాదంతో ప్రజాస్వామయమే ఉత్తమ మార్గమని భారతదేశాన్ని బలంగా తీర్చిదిద్దిన అటల్ జీ వాజ్పేయికి ఖైదీల మధ్యలో శత జయంతి జరుపుకో వడం ఆనందకరమని కొనియాడారు. ఈ అవకాశం కల్పించిన జైలర్ కోటేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఖైదీలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు చేశారు. బిజెపి ఎస్సి నాయకులు ఆంజనేయులు దర్శి పట్టణ అధ్యక్షులు వల్లభ వరపు అమరేశ్వరరావు శివ కోటా చారి పాల్గొన్నారు ఏసుక్రీస్తు లోక రక్షకుడు దర్శి మేజర్ న్యూస్. స్థానిక దర్శిపట్టణం క్రిస్టియన్ పాలెంలో కేసనపల్లి అబ్రహం ఎల్.ఎఫ్ చర్చిలో క్రిస్టమస్ పండుగ పురస్కరించుకొని పాస్టర్ కేసనపల్లి విజయ్ కుమార్ క్రైస్తవ సందేశం ఇస్తూ ఏసుక్రీస్తు ప్రేమా దయ, కరుణ ప్రపంచంలోకాని లోక రక్షకుడుగా మీకొరకు నేడుపుట్టి ఉన్నారు. ఆయననే ప్రభు అయినా ఏసుక్రీస్తు అందరికీ ప్రభూ అని దైవ వర్తమానాన్ని అందించారు ఈ కార్యక్రమంలో సంఘస్తులు, గర్నెపూడి డానియల్, గర్నెపూడి. దేవ సహాయం, గర్నెపూడి ప్రేమ్‌కుమార్, నంబూరు సాల్మన్, గంధం రాజారావు, విశ్వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# కారు ఢీకొని యువకుడి మృతి

**జాతీయ రహదారి దిగ్బంధం**

**మృతికి కారకుడిని శిక్షించాలంటూ బంధువుల కుటుంబాలు ఆందోళన**

**పోలీస్ బలగాలతో సర్ధిజెప్పిన సింగరాయకొండ, కొండేపి సీఐలు**





జరుగుమల్లి మేజర్ న్యూస్ మండల పరిధిలోని వావిలేటిపాడు అడ్డ రోడ్డు వద్ద పెట్రోల్ బంక్ సమీపంలో ఈనెల 24వ తేదీ రాత్రి యువకుడు రోడ్డు దాటి వస్తున్నగా కారు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది మృతుని బంధువులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామానికి చెందిన జి రాజేంద్ర ఇటుకుల బట్టిలకు టాక్టరు డ్రైవర్గా వెళ్తూ ఉండే వాళ్ళని అయితే గత రాత్రి పెట్రోల్ బంక్ సమీపంలో పని ముగించుకుని తిరిగి ఇంటికి వస్తున్న గా జరుగుమల్లి నుంచి కారు అతివేగంగా రోడ్డు దాటుతున్న యువకుడిపై ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు అక్కడ ఉన్న సీసీ కెమెరా మేరకు ఆ కారు చింతలపాలెం గ్రామానికి చెందినట్టు గుర్తించినట్టు బంధువులు తెలిపారు మృతి చెందిన రాజేంద్రకు పోస్టుమార్టం నిమిత్తం కందుకూరుకు తరలించారు మృతదేహాన్ని తీసుకొని వస్తే క్రమంలో మృతుని బంధువులు ప్రమాదానికి కారకులైన వారిని అరెస్ట్ చేయాలని వారి కుటుంబాలను ఆదుకోవాలంటూ జాతీయ రహదారి దిగ్బంధనం చేశారు ఈ విషయం తెలుసుకున్న సింగరాయకొండ కొండేపి సీఐలు హజ్రతయ్య సోమశేఖరు పోలీస్ బలగాలతో అక్కడి చేరుకున్నారు సుమారు 25 నిమిషాల వరకు జాతీయ రహదారి దిగ్బంధం చేయటంతో వాహనాలు నిలిచిపోయాయి అయితే ఆ తరువాత అడ్డరోడ్డు వద్ద మృతదేహంతో ధర్నా కార్యక్రమం చేపట్టారు మృతి చెందిన కుటుంబాలకు ఆదుకోవాలి అప్పటివరకు ఈ మతదేహాన్ని తీసుకువెళ్ళమంటూ మృతిని కుటుంబ సభ్యులు భీష్మించుకొచ్చినారు. మృతి చెందిన రాజేంద్ర కు ఒక కుమారుడు కూడా కలరు కాసేపు పోలీసు బలగాలతో మృతుని బంధువులు మధ్య వాదోప వాదనలు జరిగాయి సమస్యను పరిష్కారం మార్గంలో చేసుకోవాలంటూ మృతి చెందిన కుటుంబానికి న్యాయం చేస్తామంటూ సింగరాయకొండ సిఐ హాజరైతయ్య చెప్పడంతో అక్కడి నుంచి మృతదేహం తీసుకొని పోలీస్ స్టేషన్కు తీసుకుని వెళ్లారు మృతి చెందిన రాజేంద్ర కుటుంబాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై బి మహేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు

## ఘనంగా క్రీస్తు జన్మదిన వేడుకలు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని చర్చిలలో క్రీస్తు జన్మదిన వేడుకలను గురువారం క్రైస్తవ సోదరులంతా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోపాలునిపల్లెలోని సిఎస్ఐ ఎస్ పి జి చర్చి మరియు ఆర్సిఎం,సీయోను మందిరం, హొసన్నా మందిరం, క్రైస్ట్ చర్చ్ మరియు ఆయా గ్రామాలలోని ప్రార్థన మందిరాలలో పాస్టర్లు దైవ సేవకులు క్రీస్తు జనన దిన వేడుకల సందేశాలను భక్తులకు తెలియజేస్తూ లోకములోని ప్రజలందరికీ రక్షణను, శాంతిని అందించుట కొరకు యెహోవా దేవుడు తన కుమారుని మనుష్య రూపంలో, పరిశుద్ధంగా భూమికి పంపినరోజు అని,యేసుక్రీస్తు పుట్టినరోజు మనమందరం సంతోషంగా జరుపుకుంటూ, ఆయన మనకు భోధించిన సత్య మార్గములో నడుస్తూ. కుటుంబ సభ్యులతో సమాధానంగా వుంటూ, పొరుగు వారితో ప్రేమగా వుంటూ, అవసరమైన వారికి మీకున్నంతలో సహాయం చేస్తూ జీవించాలని ప్రబోధించారు. అనంతరం క్రీస్తు జన్మదినం సందర్భంగా మిఠాయిలు కేకులు పంచిపెట్టుకొని సంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలతో ఉత్సాహంగా ఘనంగా పండుగను జరుపుకున్నారు. కార్యక్రమంలో రెవ. బి.రమేష్‌బాబు, రెవ. బిజెపి జయానందం, రెవ. సతీష్, దైవ సేవకులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



## భైరవకోనలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ పూజలు

సిఎస్ పురం, మేజర్‌న్యూస్:ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో గురువారం ప్రకాశంజిల్లా ఎక్సైజ్ సూపరెండెంట్ ఎస్.అయేషా బేగం దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా అయేషాబేగం దంపతులు ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి, ఇతర శివలింగాలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దేవస్థానం ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరారాజు సూచనలతో అధికారిణి అయేషాబేగం దంపతులను దేవస్థానం అర్చకులు పూలమాల, శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ సూపరెండెంట్ ఆయేషాబేగం దంపతులు, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు, యం.వెంకటరాజు,దేవస్థానం సిబ్బంది ఉన్నారు.